٦٨٨ - [ ٩ ] ? (٢١٨/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَصْلَتَانِ مُعَلَّقَتَانِ فِيْ أَعْنَاقِ الْمُؤَذِّنِيْنَ لِلْمُسْلِمِيْنَ: صِيَامُهُمْ وَصَلَاتُهُمْ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

688. (9) [1/218-?]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం,"ముఅజ్జి'న్ల మెడల్లో ముస్లిముల రెండు విషయాలు వ్రేలాడుతున్నాయి. అంటే ఈ రెండు విషయాలకు ముఅజ్జి'న్లు బాధ్యులు. ఈ రెంటికి ముఅజ్జి'న్లు బాధ్యులు: 1. ముస్లిముల ఉపవాసాలు, 2. వారినమా'జులు.(ఇబ్నె మాజహ్)

ఒకవేళ వారు సరైన సమయంలో అజా'న్ ఇస్తే, అందరూ నమా'జ్ కూడా సరైన సమయంలో చదువుతారు. ఇంకా సరైన సమయంలో ఉపవాస విరమణచేస్తారు. ఒకవేల తప్పుడు సమయంలో అజా'న్ ఇస్తే వారి నమా'జ్, ఉపవాసాల్లో లోపం ఉంటుంది. దీని బాధ్యత ముఅజ్జి'న్లపై ఉంది. వారే దానికి బాధ్యులు, నేరస్తులు, పాపాత్ములు అవుతారు. అందువల్ల ముఅజ్జి'న్లు తమ బాధ్యతలు గుర్తించి సరైన సమయాల్లో అజా'న్ ఇవ్వాలి. (ఇబ్నె మాజహ్)

=====

## ٧ - بَابُ الْمَسَاجِدِ وَمَوَاضِعِ الصَّلَاةِ

## 7. మస్జిదులు, నమా'జు చేసే స్థలాలు

మస్జిద్ అంటే సజ్దా చేసే స్థలం. అదేవిధంగా నమా'జ్ చదివే, అంటే అల్లాహ్(త)ను ఆరాధించే స్థలాన్ని కూడా మస్జిద్ అంటారు. భూమిపై ఎక్కడైనా నమా'జు చదవ వచ్చును. అయితే 7 రకాల స్థలాల్లో నమా'జు చదవటం నిషిద్ధం. మస్జిదులు అన్నిటికంటే ఉత్తమ మైనవి. బు'ఖారీలో ఇలా ఉంది, ప్రవక్త (స), "అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఉత్తమ మైనవి మస్జిదులు ఇంకా అన్నిటికంటే నీచమైనవి బజారులు. అల్లాహ్ (త) ప్రీతి కోసం మస్జిద్ తయారు చేసేవారి కోసం అల్లాహ్ (త) స్వర్గంలో ఒక భవనం తయారుచేస్తాడు" అని ప్రవచించారు. (బు'ఖారీ)

అన్నిటి కంటే ముందు నిర్మించబడిన మస్జిద్ క'అబహ్ (బైతుల్లాహ్). ఇది మక్కహ్ లో ఉంది. దీని 40 సంవత్సరాల తర్వాత బైతుల్ ముఖద్దస్ నిర్మించబడింది. ఇంటిలో చదివే నమా'జు కంటే మస్జిద్ లో సామూహికంగా చదివే నమా'జుకు 25 రెట్లు పుణ్యం లభిస్తుంది. బైతుల్లాహ్‌లో ఒక (1) రకాతు చదివితే లక్ష రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. బైతుల్ ముఖద్దస్‌లో 50 వేల రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. ఎవరైనా ఇంటినుండి వు'దూ చేసి మస్జిద్ వెళ్ళి నమా'జు చదివితే, ఒక్కో అడుగుకు ఒక పుణ్యం, వ్రాయబడు తుంది, ఒక పాపం క్షమించటం జరుగుతుంది. ఎల్లప్పుడూ దైవధ్యానంలో ఉన్న వ్యక్తి తీర్పుదినం నాడు దైవ సింహాసనం నీడలో ఉంటాడు. ఎంతదూరం నుండి వస్తే అంత అధికంగా పుణ్యం లభిస్తుంది. మస్జిద్‌లో ప్రవేశించేటప్పుడు: "అల్లాహుమ్మఫ్'త'హ్‌లీ అబ్'వాబ ర'హ్మతిక" పలకాలి. మస్జిద్ నుండి బయటకు వెళ్ళి నపుడు, "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫ'ద్లిక్" పలకాలి. మస్జిద్‌ను పరిశుభ్రంగా ఉంచితే అధిక పుణ్యం లభిస్తుంది. మస్జిద్ లోకి ప్రవేశించిన తరువాత కూర్చోవడానికి ముందు రెండు రకాతులు "తహియ్యతుల్ మస్జిద్" చదివితే పుణ్యం లభిస్తుంది. తెల్ల ఉల్లి, ఉల్లి, బీడీ, సిగరెట్, హుక్కా మొదలైన మత్తు పదార్థాలు సేవించి మస్జిద్ లోకి వెళ్ళరాదు. ఎందుకంటే దైవగృహంలోకి వచ్చి, దైవాన్ని కలవటం, సంభాషించటం జరుగుతుంది. నోటి నుండి దుర్వాసన వస్తే, అల్లాహ్ ముఖం త్రిప్పుకుంటాడు. మస్జిద్ నియమాలు అనేకం ఉన్నాయి. వాటిని గురించి ఇస్లామీ తాలీమ్ 1, 2, 3 భాగాల్లో పేర్కొనడం జరిగింది.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٦٨٩ - [ ١ ] ( صحيح ) (٢١٩/١)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: لَمَّا دَخَلَ النَّبِيُّ صلى الله عليه وسلم الْبَيْتَ دَعَا فِيْ نَوَاحِيْهِ كُلِّهَا وَلَمْ يَصِلْ حَتَّى خَرَجَ مِنْهُ فَلَمَّا خَرَجَ رَكَعَ رَكْعَتَيْنِ فِيْ قُبُلِ الْكَعْبَةِ وَقَالَ: "هَذِهِ الْقِبْلَةُ". رَوَاهُ الْبُخَارِيُّ.

689. (1) [1/219-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: మక్కహ్ విజయం నాడు ప్రవక్త (స) బైతుల్లాహ్‌లో ప్రవేశించినపుడు, బైతుల్లాహ్ మూలలన్నిటిలో ప్రవక్త (స) దు'ఆ చేశారు. నమా'జు చదవ కుండా బయటకు వచ్చారు. బయటకు వచ్చి రెండు రకా'తులు నమా'జ్ చేసారు. అనంతరం బైతుల్లాహ్ వైపు సైగ చేస్తూ "ఈ కా'బా ఖిబ్లా" అని అన్నారు. (బు'ఖారీ)

٦٩٠ - [ ٢ ] ( صحيح ) (٢١٩/١)

وَرَوَاهُ مُسْلِمٌ عَنْهُ عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ.

٦٨٨ - [ ٩ ] ? (٢١٨/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "خَصْلَتَانِ مُعَلَّقَتَانِ فِيْ أَعْنَاقِ الْمُؤَذِّنِيْنَ لِلْمُسْلِمِيْنَ: صِيَامُهُمْ وَصَلَاتُهُمْ". رَوَاهُ ابْنُ مَاجَهْ.

688. (9) [1/218-?]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం,"ముఅజ్జి'న్ల మెడల్లో ముస్లిముల రెండు విషయాలు వ్రేలాడుతున్నాయి. అంటే ఈ రెండు విషయాలకు ముఅజ్జి'న్లు బాధ్యులు. ఈ రెంటికి ముఅజ్జి'న్లు బాధ్యులు: 1. ముస్లిముల ఉపవాసాలు, 2. వారినమా'జులు.(ఇబ్నె మాజహ్)

ఒకవేళ వారు సరైన సమయంలో అజా'న్ ఇస్తే, అందరూ నమా'జ్ కూడా సరైన సమయంలో చదువుతారు. ఇంకా సరైన సమయంలో ఉపవాస విరమణచేస్తారు. ఒకవేల తప్పుడు సమయంలో అజా'న్ ఇస్తే వారి నమా'జ్, ఉపవాసాల్లో లోపం ఉంటుంది. దీని బాధ్యత ముఅజ్జి'న్లపై ఉంది. వారే దానికి బాధ్యులు, నేరస్తులు, పాపాత్ములు అవుతారు. అందువల్ల ముఅజ్జి'న్లు తమ బాధ్యతలు గుర్తించి సరైన సమయాల్లో అజా'న్ ఇవ్వాలి. (ఇబ్నె మాజహ్)

=====

٧ - بَابُ الْمَسَاجِدِ وَمَوَاضِعِ الصَّلَاةِ

## 7. మస్జిదులు, నమా'జు చేసే స్థలాలు

మస్జిద్ అంటే సజ్దా చేసే స్థలం. అదేవిధంగా నమా'జ్ చదివే, అంటే అల్లాహ్(త)ను ఆరాధించే స్థలాన్ని కూడా మస్జిద్ అంటారు. భూమిపై ఎక్కడైనా నమా'జు చదవ వచ్చును. అయితే 7 రకాల స్థలాల్లో నమా'జు చదవటం నిషిద్ధం. మస్జిదులు అన్నిటికంటే ఉత్తమ మైనవి. బు'ఖారీలో ఇలా ఉంది, ప్రవక్త (స), ''అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఉత్తమ మైనవి మస్జిదులు ఇంకా అన్నిటికంటే నీచమైనవి బజారులు. అల్లాహ్ (త) ప్రీతి కోసం మస్జిద్ తయారు చేసేవారి కోసం అల్లాహ్ (త) స్వర్గంలో ఒక భవనం తయారుచేస్తాడు'' అని ప్రవచించారు. (బు'ఖారీ)

అన్నిటి కంటే ముందు నిర్మించబడిన మస్జిద్ క'అబహ్ (బైతుల్లాహ్). ఇది మక్కహ్ లో ఉంది. దీని 40 సంవత్సరాల తర్వాత బైతుల్ ముఖద్దస్ నిర్మించబడింది. ఇంటిలో చదివే నమా'జు కంటే మస్జిద్ లో సామూహికంగా చదివే నమా'జుకు 25 రెట్లు పుణ్యం లభిస్తుంది. బైతుల్లాహ్‌లో ఒక (1) రకాతు చదివితే లక్ష రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. బైతుల్ ముఖద్దస్‌లో 50 వేల రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. ఎవరైనా ఇంటినుండి వు'దూ చేసి మస్జిద్ వెళ్ళి నమా'జు చదివితే, ఒక్కో అడుగుకు ఒక పుణ్యం, వ్రాయబడు తుంది, ఒక పాపం క్షమించటం జరుగుతుంది. ఎల్లప్పుడూ దైవధ్యానంలో ఉన్న వ్యక్తి తీర్పుదినం నాడు దైవ సింహాసనం నీడలో ఉంటాడు. ఎంతదూరం నుండి వస్తే అంత అధికంగా పుణ్యం లభిస్తుంది. మస్జిద్‌లో ప్రవేశించేటప్పుడు: ''అల్లాహుమ్మఫ్‌త'హ్‌లీ అబ్‌వాబ ర'హ్మతిక'' పలకాలి. మస్జిద్ నుండి బయటకు వెళ్ళి నపుడు, ''అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫ'ద్లిక్'' పలకాలి. మస్జిద్‌ను పరిశుభ్రంగా ఉంచితే అధిక పుణ్యం లభిస్తుంది. మస్జిద్ లోకి ప్రవేశించిన తరువాత కూర్చోవడానికి ముందు రెండు రకాతులు ''తహియ్యతుల్ మస్జిద్'' చదివితే పుణ్యం లభిస్తుంది. తెల్ల ఉల్లి, ఉల్లి, బీడీ, సిగరెట్, హుక్క మొదలైన మత్తు పదార్థాలు సేవించి మస్జిద్ లోకి వెళ్ళరాదు. ఎందుకంటే దైవగృహంలోకి వచ్చి, దైవాన్ని కలవటం, సంభాషించటం జరుగుతుంది. నోటి నుండి దుర్వాసన వస్తే, అల్లాహ్ ముఖం త్రిప్పుకుంటాడు. మస్జిద్ నియమాలు అనేకం ఉన్నాయి. వాటిని గురించి ఇస్లామీ తాలీమ్ 1, 2, 3 భాగాల్లో పేర్కొనడం జరిగింది.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٦٨٩ - [ ١ ] ( صحيح ) (٢١٩/١)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: لَمَّا دَخَلَ النَّبِيُّ صلى الله عليه وسلم الْبَيْتَ دَعَا فِيْ نَوَاحِيْهِ كُلِّهَا وَلَمْ يَصِلْ حَتَّى خَرَجَ مِنْهُ فَلَمَّا خَرَجَ رَكَعَ رَكْعَتَيْنِ فِيْ قُبُلِ الْكَعْبَةِ وَقَالَ: "هَذِهِ الْقِبْلَةُ". رَوَاهُ الْبُخَارِيُّ.

689. (1) [1/219-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: మక్కహ్ విజయం నాడు ప్రవక్త (స) బైతుల్లాహ్‌లో ప్రవేశించినపుడు, బైతుల్లాహ్ మూలలన్నిటిలో ప్రవక్త (స) దు'ఆ చేశారు. నమా'జు చదవ కుండా బయటకు వచ్చారు. బయటకు వచ్చి రెండు రకా'తులు నమా'జ్ చేసారు. అనంతరం బైతుల్లాహ్ వైపు సైగ చేస్తూ ''ఈ కా'బా ఖిబ్లా'' అని అన్నారు. (బు'ఖారీ)

٦٩٠ - [ ٢ ] ( صحيح ) (٢١٩/١)

وَرَوَاهُ مُسْلِمٌ عَنْهُ عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ.

690. (2) [1/219-దృఢం]

ముస్లిమ్, దీనిని 'ఉసామహ్ బిన్ 'జైద్ ద్వారా కూడా ఉల్లేఖించారు.

٦٩١ - [ ٣ ] ( متفق عليه ) (٢١٩/١)

وَعَنْ عَبْدِاللهِ بْنِ عُمَرَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم دَخَلَ الْكَعْبَةَ هُوَ وَأُسَامَةُ بْنُ زَيْدٍ وَعُثْمَانُ بْنُ طَلْحَةَ الْحَجَبِيُّ وَبِلَالُ بْنُ رَبَاحٍ فَأَغْلَقَهَا عَلَيْهِ وَمَكَثَ فِيْهَا فَسَأَلْتُ بِلَالًا حِيْنَ خَرَجَ مَاذَا صَنَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: جَعَلَ عَمُوْدًا عَنْ يَسَارِهِ وَعَمُوْدَيْنِ عَنْ يَمِيْنِهِ وَثَلَاثَةَ أَعْمِدَةٍ وَرَاءَهُ وَكَانَ الْبَيْتُ يَوْمَئِذٍ عَلَى سِتَّةِ أَعْمِدَةٍ ثُمَّ صَلَّى.

691. (3) [1/219-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మరియు 'ఉసామా బిన్ 'జైద్, 'ఉస్మాన్ బిన్ 'తల్'హా అల్'హజబియ్యు మరియు బిలాల్ బిన్ రిబాహ్, బైతుల్లాహ్ గృహంలో ప్రవేశించారు. బిలాల్ లేదా 'ఉస్మాన్ లోపలి నుండి తలుపులు మూసుకున్నారు. కొంత సేపు తర్వాత బిలాల్ బయటకు వచ్చారు. అప్పుడు బిలాల్‌ను నేను, 'లోపల ప్రవక్త (స) ఏమి చేశారు,' అని అడిగాను. దానికి బిలాల్ సమాధానం ఇస్తూ, ప్రవక్త (స) లోపల ఒక స్తంభాన్ని తన కుడి వైపున ఉంచి, రెండు స్తంభాలను ఎడమ వైపు ఉంచి, 3 స్తంభాలను వెనుకఉంచి, అంటే అప్పుడు బైతుల్లాహ్ లో 6 స్తంభాలు ఉండేవి. ప్రవక్త (స) నమా'జు చదివారు అని సమాధానం ఇచ్చారు.[55] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٢ - [ ٤ ] ( متفق عليه ) (٢١٩/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةٌ فِيْ مَسْجِدِيْ هَذَا خَيْرٌ مِّنْ أَلْفِ صَلَاةٍ فِيْمَا سَوَاهُ إِلَّا الْمَسْجِدَ الْحَرَامَ ".

692. (4) [1/219-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిదుల్ 'హరామ్ తప్ప, ఇతర మస్జిదుల కంటే ఈ నా మస్జిదులో వేయి నమాజుల పుణ్యం లభిస్తుంది. మస్జిదె 'హరామ్‌లో తప్ప."[56] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٣ - [ ٥ ] ( متفق عليه ) (٢١٩/١)

وَعَنْ أَبِيْ سَعِيْدِنِ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُشَدُّ الرِّحَالُ إِلَّا إِلَى ثَلَاثَةِ مَسَاجِدٍ: مَسْجِدِ الْحَرَامِ وَالْمَسْجِدِ الْأَقْصَى وَمَسْجِدِيْ هَذَا".

693. (5) [1/219-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఈ మూడు మస్జిదులకు తప్ప మరెక్కడికీ తీర్థ యాత్రకు వెళ్ళకండి: 1. మక్కాలో ఉన్న మస్జిదె 'హరామ్, 2. మస్జిదె అఖ్సా(బైతుల్ ముఖద్దస్), 3. నా మస్జిద్-మస్జిదె నబవీ.[57] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٤ - [ ٦ ] ( متفق عليه ) (٢١٩/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا بَيْنَ بَيْتِيْ وَمِنْبَرِيْ رَوْضَةٌ مِّنْ رِيَاضِ الْجَنَّةِ وَمِنْبَرِيْ عَلَى حَوْضِيْ.

---

55) వివరణ-691: ఇబ్నె 'అబ్బాస్ యొక్క మొదటి 'హదీసు' ద్వారా ప్రవక్త (స) లోపల నమా'జు చదవ లేదని తెలిసింది. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) నమా'జు చదివారని తెలిసింది. రెండు హదీసుల మధ్య పరిష్కార మార్గం అనేక కోణాల్లో ఉంది: 1.'హదీసు' వేత్తల ప్రకారం అవును, కాదులలో వ్యతి రేకత ఏర్పడినపుడు అవును, అన్న దాన్ని ఎంచు కోవడం జరుగుతుంది, 2. ప్రవక్త (స) లోపల ప్రవేశించిన తర్వాత తలుపులుమూసివేసి దు'ఆ మరియు అల్లాహ్ ధ్యానంలో నిమగ్నమయి పోయారు. అది చూసిన ఇబ్నె 'అబ్బాస్ మరియు ఉసామా కూడా ఇతర మూలల్లో దైవ ధ్యానంలో నిమగ్న మయిపోయారు. ప్రవక్త (స) ఒక మూలలో నమా'జ్ చదివారు. దాన్ని ఇబ్నె 'అబ్బాస్', 'ఉసామ చూడలేక పోయారు. వారిని అడిగితే తమకు తెలిసిన ప్రకారం సమాధానం ఇచ్చారు. బిలాల్ దగ్గర ఉండటం వల్ల ప్రవక్త (స) నమా'జు చదు వుతూ ఉండగా చూచి నమా'జు చదివారని చెప్పారు, 3. అవసరం ఉండి 'ఉసామాను, ఇబ్నె 'అబ్బాస్ ను బయ టకు పంపి ఉండవచ్చు. వారు లేనప్పుడు నమా'జు చదివి ఉండవచ్చు. వారు దాన్ని చూడలేదు.అందువల్ల తమకు తెలిసిన విధంగా సమాధానం ఇచ్చారు. అయితే వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

56) వివరణ-692: మస్జిదె 'హరామ్‌లో లక్ష నమా'జుల పుణ్యం లభిస్తుంది.

57) వివరణ-693: అంటే పుణ్యం కోసం, దర్శనం చేయ టానికి పై మూడు మస్జిదులకు మాత్రమే ప్రయాణం చేయాలి. సమాధులు, గోపురాల వైపు పుణ్యం కోసం, ప్రయాణం చేయ కూడదు. ఇక విద్యాభ్యాసం కోసం, వ్యాపారం కోసం, పర్యటించటం కోసం ప్రయాణించటం తప్పు కాదు.

694. (6) [1/219-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా ఇంటికి మరియు మెంబరుకు మధ్య స్వర్గం తోటల్లోని ఒక తోట ఉంది. ఇంకా నామెంబరు నా సరస్సుపై ఉంది.[58] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٥ - [ ٧ ] ( متفق عليه ) (٢٢٠/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَأْتِيْ مَسْجِدَ قُبَاءٍ كُلَّ سَبْتٍ مَا شِيًا وَّرَاكِبًا فَيُصَلِّيْ فِيْهِ رَكْعَتَيْنِ.

695. (7) [1/220-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రతి శనివారం మస్జిదె ఖుబాకు కాలినడకన, ఒక్కోసారి వాహ నంపై ఎక్కి వెళ్ళేవారు. అందులో రెండు రకాతులు చదివే వారు.[59] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٦ - [ ٨ ] ( صحيح ) (٢٢٠/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رضي الله عَنْه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَحَبُّ الْبِلَادِ إِلَى اللهِ مَسَاجِدُهَا وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللهِ أَسْوَاقِهَا". رَوَاهُ مُسْلِمٌ .

696. (8) [1/220-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఉత్తమమైనవి మస్జిదులు. ఇంకా అన్నిటి కంటే నీచమైనవి బజారులు."[60] (ముస్లిమ్)

٦٩٧ - [ ٩ ] ( متفق عليه ) (٢٢٠/١)

وَعَنْ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ بَنَى للهِ مَسْجِدًا بَنَى اللهُ لَهُ بَيْتًا فِيْ الْجَنَّةِ".

697. (9) [1/220-ఏకీభవితం]

'ఉస్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రీతికోసం మస్జిద్ నిర్మించిన వారికోసం అల్లాహ్ స్వర్గంలో ఒకభవనం నిర్మిస్తాడు."(బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٨ - [ ١٠ ] ( متفق عليه ) (٢٢٠/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ غَدَا إِلَى الْمَسْجِدِ أَوْ رَاحَ أَعَدَّ اللهُ لَهُ نَزَلَهُ مِنَ الْجَنَّةِ كُلَّمَا غَدَا أَوْ رَاحَ".

698. (10) [1/220-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దినం ప్రారంభంలో అంటే ఉదయం, దినం చివరి సమయం అంటే సాయంత్రం సమయంలో, మస్జిద్‌కు వచ్చే వారి కోసం అల్లాహ్ స్వర్గంలో ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తాడు. అంటే అతడు ఉదయం వెళ్ళినా, సాయంత్రం వెళ్ళినా."[61] (బు'ఖారీ, ముస్లిమ్)

٦٩٩ - [ ١١ ] ( متفق عليه ) (٢٢٠/١)

وَعَنْ أَبِيْ مُوْسَى الْأَشْعَرِيْ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَعْظَمُ النَّاسَ أَجْرًا فِيْ الصَّلَاةِ أَبْعَدُهُمْ فَأَبْعَدُهُمْ مَمْشًى وَالَّذِيْ يَنْتَظِرُ الصَّلَاةَ حَتَّى يُصَلِّيْهَا مَعَ الْإِمَامِ أَعْظَمَ أَجْرًا مِّنَ الَّذِيْ يُصَلِّيْ ثُمَّ يَنَامُ".

699. (11) [1/220-ఏకీభవితం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌కు చాలా దూరం నుండి నడిచి వచ్చి నమా'జు చదివే వారికి అందరికంటే అధికంగా పుణ్యంలభిస్తుంది.

---

58) వివరణ-694: అంటే నా ఇల్లు మరియు మెంబర్ మధ్య ఆరాధిస్తే స్వర్గ ఉద్యానవనాలు లభిస్తాయి. 1. అంటే ఈ ప్రదేశంలో ఆరాధన చేసినవాడు స్వర్గ ఉద్యనవనంలో ప్రవేశిస్తాడు. 2. లేదా ఈ ప్రదేశం స్వర్గంలో చేర్చబడి శాశ్వతంగా ఉండవచ్చు. ఏది ఏమైనా ఈ భాగానికి చాలా ప్రాముఖ్యత ఉంది.

59) వివరణ-695: ఖుబా ఒక ప్రదేశం పేరు. ఇది మదీనహ్ కు 3 మైళ్ళ దూరంలో ఉంది. ప్రవక్త (స) వలస వచ్చినతర్వాత అన్నిటికంటేముందు అక్కడే15 రోజులు ఉన్నారు. అక్కడ ఒక మస్జిద్ నిర్మించారు. దాన్ని గురించి ఖుర్ఆన్‌లో పేర్కొనడం జరిగింది: 'లమస్జిదున్ ఉస్సిస *'అల త్తఖ్ వా'* (అత్-తౌబహ్, **9:108**). ప్రవక్త (స) దీని నిర్వాహకులుగా వ్యవహ రించారు. వారానికి ఒకసారి అక్కడకు వెళ్ళేవారు. రెండురకాతులు నమా'జు చేసేవారు. ఇంకా, 'ఖుబాలో నమా'జు చదివితే ఒక 'ఉమ్రహ్ పుణ్యం లభిస్తుందని,' అనేవారు.

60) వివరణ-696: మస్జిద్ దైవారాధన కోసం, దైవస్మరణ కోసంనిర్మించబడుతుంది. అందువల్ల మస్జిద్‌లను, అక్కడికి వచ్చే వారిని అల్లాహ్ ప్రేమిస్తాడు. బజారుల్లో అసత్యం, మోసం, అవినీతి, ద్రోహం, ధర్మవ్యతిరేక కార్యకలాపాలుజరుగుతాయి. అక్కడషై'తాన్ ఆధిక్యత ఉంటుంది. అందువల్ల అటువంటి స్థలం అంటే అల్లాహ్‌కు గిట్టదు.

61) వివరణ-698: మస్జిద్ అల్లాహ్ గృహం. మస్జిద్ లోకి వెళ్ళే వారు అల్లాహ్ ఇంటిలోకి వెళ్ళినట్టే. అల్లాహ్ అతనికి ఆతిథ్యం ఇస్తాడు.

అదేవిధంగా నమా'జు కోసం వేచిఉండి, ఇమాముతో కలసి నమా'జు చదివే వారికి ఒంటరిగా నమా'జు చదివి నిద్రపోయే వారికంటే అధికంగా పుణ్యం లభిస్తుంది." (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٠ - [ ١٢ ] ( صحيح ) (٢٢٠/١)

وَعَنْ جَابِرٍ قَالَ: خَلَتِ الْبِقَاعُ حَوْلَ الْمَسْجِدِ فَأَرَادَ بَنُوْ سَلَمَةَ أَنْ يَّنْتَقِلُوْا قُرْبَ الْمَسْجِدِ فَبَلَغَ ذَلِكَ النَّبِيَّ صلى الله عليه وسلم. فَقَالَ لَهُمْ: "بَلَغَنِيْ أَنَّكُمْ تُرِيْدُوْنَ أَنْ تَنْتَقِلُوْا قُرْبَ الْمَسْجِدِ". قَالُوْا: نَعَمْ يَا رَسُوْلُ اللهِ قَدْ أَرَدْنَا ذَلِكَ. فَقَالَ: "يَا بَنِيْ سَلَمَةَ دِيَارَكُمْ تُكْتَبُ آثَارُكُمْ دِيَارَكُمْ تُكْتَبُ آثَارُكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

700. (12) [1/220-దృఢం]

జాబిర్ (ర) కథనం: మస్జిదె నబవీ దగ్గర కొన్ని ఇళ్ళు ఖాళీ అయిపోయాయి. మస్జిద్‌కు దూరంగా ఉన్న బనూ సలమహ్ వారు, 'మస్జిద్‌కు దగ్గర అవుదాం,' అని నిశ్చయించుకున్నారు. ప్రవక్త (స)కు ఈ వార్త అందింది. ప్రవక్త (స) వారి నుద్దేశించి, 'మీరు మస్జిద్‌కు దగ్గర అవుదామని అనుకుంటు న్నారట,' అని అడిగారు. దానికి వారు, 'అవునని,' అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'మీరు ఇప్పుడు ఏ వీధిలో ఉన్నారో అక్కడే ఉండండి, మస్జిద్‌కు దగ్గరవ్వాలనే ఆలోచన మాని వేయండి. ఎందుకంటే, మస్జిద్‌కు రావటంలో మీరు వేసే అడుగులకు పుణ్యం వ్రాయబడు తుంది. అంటే ఎంతదూరం నడచి వస్తే, అంతే అధికంగా మీకు పుణ్యం లభిస్తుంది." (ముస్లిమ్)

٧٠١ - [ ١٣ ] ( متفق عليه ) (٢٢٠/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ النَّبِي صلى الله عليه وسلم قَالَ: "سَبْعَةٌ يُظِلُّهُمُ اللهُ تعالى فِيْ ظِلِّهِ يَوْمَ لَا ظِلَّ إِلَّا ظِلُّهُ إِمَامٌ عَادِلٌ، وَشَابٌ نَشَأَ فِيْ عِبَادَةِ اللهِ، وَرَجُلٌ قَلْبُهُ مُعَلَّقٌ بِالْمَسْجِدِ، وَرَجُلَانِ تَحَابَا فِيْ اللهِ اجْتَمَعَا عَلَيْهِ، وَتَفَرَّقَا عَلَيْهِ، وَرَجُلٌ ذِكْرُ اللهِ خَالِيًا فَفَاضَتْ عَيْنَاهُ، وَرَجُلٌ دَعَتْهُ امْرَأَةٌ ذَاتَ حَسْبٍ وَّجَمَالٍ فَقَالَ إِنِّيْ أَخَافُ اللهُ، وَرَجُلٌ تَصَدَّقَ بِصَدَقَةٍ فَأَخْفَاهَا حَتَّى لَا تَعْلَم شِمَالُهُ مَا تُنْفِقُ يَمِيْنُهُ".

701. (13) [1/220-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "7 రకాల వ్యక్తులకు అల్లాహ్ తన కారుణ్య నీడలో చోటు కల్పిస్తాడు. ఆ రోజు ఆయన నీడ తప్ప మరే నీడ ఉండదు. అంటే తీర్పుదినం నాడు వారికి తన నీడలో చోటు కల్పిస్తాడు. వారిలో ఒకరు: 1. న్యాయ పరిపాలకుడు, 2. తన యవ్వనాన్ని అల్లాహ్ ఆరాధనలో గడిపిన యువకుడు, 3. ఎల్లప్పుడూ మస్జిద్ గురించి ఆలోచన ఉండి, నమా'జు చదివి మస్జిద్ నుండి వచ్చినా, మళ్ళీ వెళ్ళే వరకు ఆందోళనకరంగా ఉండే వ్యక్తి, 4. అల్లాహ్ కోసమే కలిసే, విడిపోయే ఇద్దరు వ్యక్తులు, 5. ఏకాంతంలో అల్లాహ్‌ను స్మరించి ఏడ్చి, దైవభీతి వల్ల అశ్రువులు కార్చే వ్యక్తి, 6. యవ్వనం, అందం ఉన్న ఒక స్త్రీ వ్యభిచారానికి పిలిచినా నేను దైవానికి భయపడుతున్నాను అని చెప్పే వ్యక్తి, 7. ఎడమ చేతికి తెలియకుండా కుడిచేతితో దానధర్మాలు చేసే వ్యక్తి. (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٢ - [ ١٤ ] ( متفق عليه ) (٢٢١/١)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الرَّجُلِ فِيْ الْجَمَاعَةِ تُضَعَّفُ عَلَى صَلَاتِهِ فِيْ بَيْتِهِ. وَفِيْ سُوْقِهِ خَمْسًا وَّعِشْرِيْنَ ضِعْفًا وَذَلِكَ أَنَّهُ إِذَا تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوْءَ ثُمَّ خَرَجَ إِلَى الْمَسْجِدِ لَا يَخْرُجُهُ إِلَّا الصَّلَاةُ لَمْ يَخْطُ خُطْوَةً إِلَّا رُفِعَتْ لَهُ بِهَا دَرَجَةٌ. وَحطٌ عَنْهُ بِهَا خَطِيْئَةٌ فَإِذَا صَلَى لَمْ تَزِلِ الْمَلَائِكَةُ تُصَلِّيْ عَلَيْهِ مَا دَامَ فِيْ مُصَلَّاهُ. اللَّهُمَّ صَلِّ عَلَيْهِ اللهِ ارْحَمْهُ. وَلَا يَزَالُ أَحَدُكُمْ فِيْ صَلَاةِ مَاانْتَظَرَ الصَّلَاةَ".

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "إِذَا دَخَلَ الْمَسْجِدَ كَانَتِ الصَّلَاةُ تَحْبِسُهُ".

وَزَادَ فِيْ دُعَاءِ الْمَلَائِكَةِ: "اللهم اغْفِرْ لَهُ اللَّهُمَّ تُبْ عَلَيْهِ. مَا لَمْ يُؤْذِ فِيْهِ مَا لَمْ يُحْدِثْ فِيْهِ.

702. (14) [1/221-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఒంటరిగా ఇంట్లో లేదా బజారులో చదివే నమా'జు కంటే, సామూహికంగా చదివే నమా'జుకు 25 రెట్లు అధిక పుణ్యం లభిస్తుంది. ఎందుకంటే అతడు పరిపూర్ణంగా వు'దూ చేసి, మస్జిద్ వైపు బయలు దేరితే, నమా'జు కోసమే అతడు ఇంటినుండి బయలు దేరుతాడు. అంటే అతడు నమా'జు సంకల్పం తోనే ఇంటినుండి బయలుదేరుతాడు. మస్జిద్ వైపు అతను వేసే ఒక్కొక్క అడుగుకు అతడి పాపాలు తొలగి పోతాయి, ఇంకా అతని ఉన్నత స్థానాలు పెరుగు తాయి. ఇంకా అతడు నమా'జులో ఉన్నంతసేపు దైవ దూతలు అతని కోసం: "అల్లాహుమ్మ 'సల్లి 'అలైహి, అల్లాహుమ్మఅర్'హమ్ హు" - 'ఓ అల్లాహ్! ఈ నమా'జీని కనికరించు, ఇంకా అతని పాపాలను క్షమించు,' అని ప్రార్థిస్తూ ఉంటారు. మీలో నమా'జు కోసం వేచి ఉన్నవారు నమా'జులో ఉన్నట్టే.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఎవరైనా మస్జిద్‌లోకి వస్తే, నమా'జ్ అతన్ని ఆపి ఉంచితే, అంటే సామూహిక నమా'జ్ కోసం ఎదురుచూస్తూ ఉంటే, అతడు నమా'జులో ఉన్నట్టే. దైవదూతల ప్రార్థన యొక్క పదాలు ఇలా ఉన్నాయి: "అల్లాహుమ్మ'గ్ఫిర్‌లహూ, అల్లాహుమ్మతుబ్ 'అలైహి" - 'ఓ అల్లాహ్! ఇతన్ని క్షమించు, ఇంకా ఇతని పశ్చాత్తాపాన్ని స్వీకరించు.' అయితే అతడు మస్జిద్‌లో ఎవరినీ ఏవిధం గానూ హింసించి ఉండరాదు. ఇంకా వు'దూ భంగం కాకుండా ఉండాలి. (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٣ - [ ١٥ ] ( صحيح ) (٢٢١/١)

وَعَنْ أَبِيْ أُسَيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَقُلْ: "اللّٰهُمَّ افْتَحْ لِيْ أَبْوَابَ رَحْمَتِكَ". وَإِذَا خَرَجَ فَلْيَقُلْ: "اللهمَّ إِنِّيْ أَسْأَلُكَ مِنْ فَضْلِكَ". رَوَاهُ مُسْلِمٌ .

703. (15) [1/221-దృఢం]

అబూ ఉసైద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: మీలో ఎవరైనా మస్జిద్‌లో ప్రవేశిస్తే, ఈ దు'ఆ పఠించాలి, "అల్లా హుమ్మఫ్త'హ్‌లీ అబ్‌వాబర 'హ్మతిక" - 'ఓ అల్లాహ్! నా కోసం నీ కారుణ్యద్వారాలు తెరువు.' అదే విధంగా మస్జిద్ నుండి బయటకు వచ్చినపుడు ఈ దు'ఆ పఠించాలి. "అల్లా హుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫ'ద్లిక" -'ఓ అల్లాహ్! నేను నీనుండి నీ అను గ్రహాన్ని కోరుతున్నాను.' (ముస్లిమ్)

٧٠٤ - [ ١٦ ] ( متفق عليه ) (٢٢١/١)

وَعَنْ أَبِيْ قَتَادَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ قَبْلَ أَنْ يَّجْلِسَ".

704. (16) [1/221-ఏకీభవితం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా మస్జిద్‌లో ప్రవేశిస్తే, కూర్చోవడానికి ముందు (త'హియ్యతుల్ మస్జిద్)గా రెండు రకాతులు చదువు కోవాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٥ - [ ١٧ ] ( متفق عليه ) (٢٢١/١)

وَعَنْ كَعْبِ بْنِ مَالِكٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم لَا يَقْدَمُ مِنْ سَفَرٍ إِلَّا نَهَارًا فِيْ الضُّحَى فَإِذَا قَدِمَ بَدَأَ بِالْمَسْجِدِ فَصَلَّى فَيْهِ رَكْعَتَيْنِ ثُمَّ جَلَسَ فِيْهِ".

705. (17) [1/221-ఏకీభవితం]

క'అబ్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) సాధారణంగా ప్రయాణం నుండి వస్తే, చాష్త్ సమయంలో వచ్చే వారు. అన్నిటి కంటే ముందు మస్జిద్‌లోకి వెళ్ళి రెండు రకా'తులు నమా'జ్ చదివి, కొంత సేపు మస్జిద్ లో ఉండేవారు.[62] (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٦ - [ ١٨ ] ( صحيح ) (٢٢١/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ سَمِعَ رَجُلًا يَنْشُدُ ضَالَّةً فِيْ الْمَسْجِدِ فَلْيَقُلْ: لَا رَدَّهَا اللهُ عَلَيْكَ فَإِنَّ الْمَسَاجِدَ لَمْ تُبْنَ لِهَذَا". رَوَاهُ مُسْلِمٌ .

706. (18) [1/221-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ఎవరైనా పోయిన వస్తువును వెతుకు తున్నారని మీకు తెలిస్తే, 'నీ వస్తువు దొరక్కూడదు గాక! మస్జిదులు ఇందుకోసం నిర్మించబడలేదు,'" అని అనాలి.[63] (ముస్లిమ్)

٧٠٧ - [ ١٩ ] ( متفق عليه ) (٢٢٢/١)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَكَلَ مِنْ هَذِهِ الشَّجَرَةِ الْمُنْتِنَةِ فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا فَإِنَّ الْمَلَائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ الْإِنْسُ".

707. (19) [1/222-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా దుర్వాసన గల వస్తువు తిని ఉంటే, మా మస్జిదు దరికి కూడా రాకూడదు. ఈ దుర్వాసన వల్ల మానవులకు కలిగే ఇబ్బంది వల్ల దైవదూతలకు ఇబ్బంది కలుగు తుంది."[64] (బు'ఖారీ, ముస్లిమ్)

---

62) వివరణ-705: అంటే అందరితో కలసి క్షేమ సమా చారాలు తెలుసుకునేవారు.

63) వివరణ-706: అంటే బజారులో, అడవిలో ఏదైనా వస్తువు పోతే, మస్జిద్‌లో వెతకరాదు. మస్జిద్ బయట వెతకాలి. ఎవరైనా బయటపోయిన వస్తువును మస్జిద్ లో వెతికితే, ఆ వస్తువు నీకు దొరక్కూడదని శపించాలి. ఎందుకంటే మస్జిదులు ఇందు కోసం నిర్మించబడలేదు. అందువల్లే మస్జిద్‌లో అమ్మటం, కొనటం నిషిద్ధం.

64) వివరణ-707: అంటే దుర్వాసన గల వస్తువు వల్ల మానవు లకు బాధ కలిగినట్లే, దైవదూతలకు కూడా వాటివల్ల ఇబ్బంది కలుగుతుంది. ఉల్లి, వెల్లుల్లి తింటే నోటిలో దుర్వాసన వేస్తుంది. అందువల్ల ఇటువంటి వస్తువులు తిని మస్జిద్‌లో ప్రవేశించరాదు. అదేవిధంగా సిగరెట్లు, బీడీలు త్రాగి ఇతర దుర్వాసన గల వస్తువులు

వేసే అవసరం ఏర్పడితే, తన ముందు ఉమ్మివేయ రాదు, ఎందుకంటే, నమా'జులో ఉన్నంత వరకు అల్లాహ్‌తో సంభాషించినట్లవుతుంది. అదేవిధంగా కుడివైపు కూడా ఉమ్మివేయరాదు. ఎందుకంటే కుడివైపు దైవదూత ఉంటాడు. అందు వల్ల ఎడమవైపు లేదా ఎడమ పాదం క్రింద ఉమ్మి వేయాలి. నమాజు తర్వాత దాన్ని కప్పివేయాలి.'' (బు'ఖారీ, ముస్లిమ్)

٧١١ - [ ٢٣ ] ( متفق عليه ) (٢٢٢/١)

وَفِيْ رِوَايَةِ أَبِيْ سَعِيْدٍ: "تَحْتَ قَدَمِهِ الْيُسْرَى" .

711.(23) [1/222-ఏకీభవితం]

అబూస'యీద్ ఉల్లేఖనలో ఎడమ పాదం క్రింద అని ఉంది. (బు'ఖారీ, ముస్లిమ్)

٧١٢ - [ ٢٤ ] ( متفق عليه ) (٢٢٢/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ فِيْ مَرْضِهِ الَّذِيْ لَمْ يَقُمْ مِّنْهُ: "لَعَنَ اللهُ الْيَهُوْدَ وَالنَّصَارَى اِتَّخَذُوْا قُبُوْرَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ".

712. (24) [1/222-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన అంతిమ దశలో ''యూదులు మరియు క్రైస్తవులపై అల్లాహ్ శాపం అవతరించు గాక! ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసు కున్నారు.'' [66] (బు'ఖారీ, ముస్లిమ్)

٧١٣ - [ ٢٥ ] ( صحيح ) (٢٢٣/١)

وَعَنْ جُنْدُبٍ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَلَا وَإِنَّ مَنْ كَانَ قَبْلَكُمْ كَانُوْا يَتَّخِذُوْنَ قُبُوْرَ أَنْبِيَائِهِمْ وَصَالِحِيْهِمْ مَسَاجِدَ أَلَا فَلَا تَتَّخِذُوْا الْقُبُوْرَ مَسَاجِدَ إِنِّيْ أَنْهَاكُمْ عَنْ ذَلِكَ". رواه مسلم.

713. (25) [1/223-దృఢం]

జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను,''మీ కంటే ముందు తరాలవారు తమ ప్రవక్తల, మహాపురుషుల సమాధు లను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. గుర్తుంచు

٧٠٨ - [ ٢٠ ] ( متفق عليه ) (٢٢٢/١)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْبُزَاقُ فِيْ الْمَسْجِدِ خَطِيْئَةٌ وَكَفَّارَتُهَا دَفْنُهَا".

708. (20) [1/222-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మస్జిద్‌లో ఉమ్మి వేయడం పాపం, దీన్ని కప్పివేయడమే దాని పరి హారం.'' [65] (బు'ఖారీ, ముస్లిమ్)

٧٠٩ - [ ٢١ ] ( صحيح ) (٢٢٢/١)

وَعَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عُرِضَتْ عَلَيَّ أَعْمَالُ أُمَّتِيْ حَسَنُهَا وَسَيِّئُهَا فَوَجَدْتُّ فِيْ مَحَاسِنِ أَعْمَالِهَا الْأَذَى يُمَاطُ عَنِ الطَّرِيْقِ وَوَجَدْتُّ فِيْ مَسَاوِئِ أَعْمَالِهَا النُّخَاعَةَ تَكُوْنُ فِيْ الْمَسْجِدِ لَا تُدْفَنُ". رَوَاهُ مُسْلِمٌ .

709. (21) [1/222-దృఢం]

అబూజ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''నా అనుచర సమాజం యొక్క మంచి పనులు, చెడు పనులు నా ముందు పెట్టబడ్డాయి. (రెంటినీ చూశాను) మంచిపనుల్లో దారిలో నుండి హానికరమైన వస్తువు లను తొలగించటం, చెడుపనుల్లో మస్జిద్‌లో ఉమ్మివేసి, కప్పక పోవటం కూడా ఉన్నాయి.'' (ముస్లిమ్)

٧١٠ - [ ٢٢ ] ( متفق عليه ) (٢٢٢/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَامَ أَحَدُكُمْ إِلَى الصَّلَاةِ فَلَا يَبْصُقْ أَمَامَهُ فَإِنَّمَا يُنَاجِيْ اللهَ مَا دَامَ فِيْ مُصَلَّاهُ وَلَا عَنْ يَمِيْنِهِ فَإِنَّ عَنْ يَمِيْنِهِ مَلَكًا وَّلْيَبْصُقْ عَنْ يَسَارِهِ أَوْ تَحْتَ قَدَمِهِ فَيَدْفِنُهَا".

710. (22) [1/222-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, ''మీలో ఎవరైనా నమా'జు చదవడానికి నిలబడి, ఉమ్మి

---

తిని మస్జిద్‌లోకి వెళ్ళరాదు. దీనివల్ల దైవదూతలకు ఇబ్బంది కలుగుతుంది.అందువల్ల కొందరు పండితులు మస్జిదులో కిరోసిన్ ఉపయోగించరాదని అభిప్రాయ పడ్డారు. దీనివల్ల దుర్వాసన వ్యాపిస్తుంది.

65) వివరణ-708: అంటే మస్జిద్ లో ఉమ్మివేయరాదు. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో ఉమ్మి వేస్తే, ఒకవేళ మట్టి ఉంటే, ఎవరికీ అసహ్యంగా ఉండకుండా దాన్ని కప్పివేయాలి. ఒకవేళ గచ్చు ఉంటే దాన్ని శుభ్రపరచివేయాలి. అయితే అత్యవసర పరిస్థితుల్లో తనవద్ద ఉన్న రుమాలులో ఉమ్మి, తరువాత కడిగి శుభ్రపరచుకోవడమే ఉత్తమం.

66) వివరణ-712: యూదులు, క్రైస్తవులు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. అక్కడ నమా'జు చేసేవారు, సజ్దా చేసేవారు. సమాధుల ముందు సజ్దా చేసేవారు. ఇవన్నీ నిషిద్ధం. ఇవి విగ్రహా రాధనవంటివి. ప్రవక్త (స), నా అనుచర సమాజం కూడా ఎక్కడ దీనికి పాల్పడు తుందోనని హెచ్చరించారు.

وَعَنْ طَلْقِ بْنِ عَلِيٍّ قَالَ: خَرَجْنَا وَفْدًا إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَبَايَعْنَاهُ وَصَلَّيْنَا مَعَهُ. وَأَخْبَرْنَاهُ أَنَّ بِأَرْضِنَا بِيْعَةً لَّنَا فَاسْتَوْهَبْنَاهُ مِنْ فَضْلِ طُهُوْرِهِ. فَدَعَا بِمَاءٍ فَتَوَضَّأَ وَتَمَضْمَضَ ثُمَّ صَبَّهُ فِيْ إِدَاوَةٍ وَأَمَرَنَا. فَقَالَ: "أُخْرُجُوْا فَإِذَا أَتَيْتُمْ أَرْضَكُمْ فَاكْسِرُوْا بِيْعَتَكُمْ وَانْضَحُوْا مَكَانَهَا بِهَذَا الْمَاءِ وَاتَّخِذُوْهَا مَسْجِدًا". قُلْنَا: إِنَّ الْبَلَدَ بَعِيْدٌ وَّالْحَرَّ شَدِيْدٌ وَالْمَاءُ يُنْشَفُ. فَقَالَ: "مُدُّوْهُ مِنَ الْمَاءِ فَإِنَّهُ لَا يَزِيْدُهُ إِلَّا طَيِّبًا". رَوَاهُ النَّسَائِيُّ.

716. [1/223-ప్రామాణికం]

'తల్ఖ్ బిన్'అలీ (ర) కథనం:''ప్రవక్త (స) వద్దకు మేము ఒక బృందం రూపంలో వెళ్ళాము. ప్రవక్త (స) చేతిపై బై'అత్ చేశాము. అనంతరం ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాము. ఇంకా, 'మా ప్రాంతంలో చర్చ్ ఉంది, మేము క్రైస్తవులుగా ఉన్నప్పుడు మేము అక్కడే ఆరాధించేవారము' అని తెలియపరిచాము. ఇప్పుడు మేము ఇస్లామ్ స్వీకరించాం గనుక దాన్ని ఉంచాలా లేక కూల్చి మస్జిద్ నిర్మించుకోవాలా, నీళ్ళు చల్లి పరిశుభ్రంగా చేసుకోవాలా?' అని అడిగాం. మేము తిరిగి బయలుదేరునపుడు ప్రవక్త (స)ను మిగిలిన వు'దూ నీళ్ళను అడిగాం. ప్రవక్త (స) నీళ్ళు తెప్పించి వు'దూచేసి, నీళ్ళు పుక్కిలించి ఆ నీటిని మా దగ్గ రున్న చేదలోనే పోశారు. 'ఈ నీటిని తీసుకువెళ్ళి, ఆ చర్చిని కూల్చి, అక్కడ ఈనీటిని చిలకరించండి. అక్కడ మస్జిద్ నిర్మించుకోండి,' అని అన్నారు. అప్పుడు మేము, 'మా ఊరు ఇక్కడికి చాలా దూరంగా ఉంది. మేము అక్కడికి వెళ్ళేసరికి ఈ నీళ్ళు ఎండిపోవచ్చు,' అని విన్నవించుకున్నాం. అప్పుడు ప్రవక్త (స), 'ఇందులో మరి కొన్ని నీళ్ళు వేసుకోండి. ఎందుకంటే నీళ్ళు వేయటం వల్ల నీళ్ళు పెరుగుతాయి, శుభం కూడా కలుగుతుంది,' అని అన్నారు.'' [69] (నసాయి')

٧١٧ - [ ٢٩ ] ( صحيح ) (٢٢٣/١)

وعَنْ عَائِشَةَ قَالَتْ: أَمَرَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِبِنَاءِ الْمَسْجِدِ فِي الدُّوْرِ وَأَنْ يُنَظَّفَ وَيُطَيَّبَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَةَ .

కోండి! మీరు మాత్రం మీ ప్రవక్తల సమాధులను ఆరాధ నాలయాలుగా, సజ్దాచేసే స్థానాలుగా చేసుకోకండి. నేను మిమ్మల్ని దీన్నుండివారిస్తున్నాను.''(ముస్లిమ్)

٧١٤ - [ ٢٦ ] ( متفق عليه ) (٢٢٣/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِجْعَلُوْا فِيْ بُيُوْتِكُمْ مِنْ صَلَاتِكُمْ وَلَا تَتَّخِذُوْهَا قُبُوْرًا".

714. (26) [1/223-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ ఇండ్లలో నమా'జులు చదువుతూ ఉండాలి. వాటిని సమాధులుగా చేసుకో కండి." [67] (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٧١٥ - [ ٢٧ ] ( صحيح ) (٢٢٣/١)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ قِبْلَةٌ". رَوَاهُ التِّرْمِذِيُّ.

715. (27) [1/223-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తూర్పూ, పడమరల మధ్య ఖిబ్లా ఉంది." [68] (తిర్మిజి')

٧١٦ - [ ٢٨ ] ( حسن ) (٢٢٣/١)

---

67) వివరణ-714: ధార్మిక పండితులు దీనికి అనేక విధాలుగా వివరణ ఇచ్చారు. ఒకటేమిటంటే ఇండ్లలో సమాధులు చేయ కూడదు, ఇండ్లకు దూరంగా సమాధులు ఉంచాలి, సమాధు లను ఇండ్లలా నిర్మించరాదు, అదేవిధంగా అవసరాలకు సమాధుల వద్దకు వెళ్ళరాదు, సమాధులలో ఉన్నవారిని అర్థించరాదు, ఎందుకంటే వారు వినలేరు, మాట్లాడ లేరు, మన కోరికలను తీర్చలేరు. ఇంకా వారే అన్నివిధాలా అక్కరగల వారు. స్మశానంలో నమా'జు చదవరాదని వారిస్తూ ఇండ్లను నమా'జు చదవకుండా స్మశానంలా మార్చకూడదని, ఇండ్లలో నఫిల్ నమా'జులు చదువుతూ ఉండాలని ప్రోత్సహించటం జరిగింది. వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

68) వివరణ-715: ఈ ఆదేశం అందరికీ కాదు, కేవలం మదీనహ్ వారికి. ఇంకా ఆ వైపు ఉన్నవారికీ వర్తిస్తుంది. ఎందు కంటే వీరి ఖిబ్లా దక్షిణ దిక్కున ఉంది. కనుక వారి ఖిబ్లా తూర్పూ పడమరల మధ్య ఉంది. వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

69) వివరణ-716: ఒకవేళ ఒకేప్రాంతానికి చెందిన వారందరూ ఇస్లామ్ స్వీకరిస్తే, వారు చర్చ్ అవసరం ఇక లేదను కుంటే, దాన్ని కూల్చి వేయడం వల్ల కల్లోలం తలెత్తదను కుంటే దాన్ని కూల్చి మస్జిద్ నిర్మించు కోవచ్చు. శుభంగా భావించి జమ్ జమ్ నీళ్ళను తీసుకొని వెళ్ళవచ్చు. ఒకవేళ అవి ఎండి పోతాయన్న భయం ఉంటే వాటిలో వేరే నీళ్ళు కలపవచ్చు.

717. (29) [1/223-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు వీధుల్లో మస్జిదులు నిర్మించాలని, వాటిని పరిశుభ్రంగా, సువాసనలతో ఉంచాలని ఆదేశించారు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్, తిర్మిజి')

٧١٨ - [ ٣٠ ] ( صحيح ) (٢٢٤/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أُمِرْتُ بِتَشْيِيْدِ الْمَسَاجِدِ". قَالَ ابْنُ عَبَّاسٍ: لتزَخْرِفَنَهَا كَمَا زَخْرَفَتِ الْيَهُوْدُ وَالنَّصَارَى. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

718. (30) [1/224-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నన్ను మస్జిదులను ఎత్తుగా, అందంగా నిర్మించమని ఆదేశించలేదు. యూదులు, క్రైస్తవులు తమ చర్చీలను అందంగా అలంక రించినట్లు. భవిష్యత్తులో మీరు మస్జిదులను అందంగా అలంకరించడం చూస్తారు." [70] (అబూ దావూద్)

٧١٩ - [ ٣١ ] ( صحيح ) (٢٢٤/١)

وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مِنْ أَشْرَاطِ السَّاعَةِ أَنْ يَتَبَاهَى النَّاسُ فِيْ الْمَسَاجِدِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهُ.

719. (31) [1/224-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చివరి ఘడియ సూచనల్లో ఒక సూచన ఏమిటంటే, ప్రజలు మస్జిదుల విషయంలో గర్వాహంకారాలకు గురవుతారు." [71] (అబూ దావూ'ద్, నసాయి', దార్మీ, ఇబ్నె మాజహ్)

٧٢٠ - [ ٣٢ ] ( ضعيف ) (٢٢٤/١)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عُرِضَتْ عَلَيَّ أُجُوْرُ أُمَّتِيْ حَتَّى الْقَذَاةِ يَخْرُجُهَا الرَّجُلُ مِنَ الْمَسْجِدِ وَعُرِضَتْ عَلَيَّ ذُنُوْبُ أُمَّتِيْ فَلَمْ أَرَ ذَنْبًا أَعْظَمُ مِنْ سُوْرَةٍ مِّنَ الْقُرْآنِ أَوْ آيَةٍ أُوْتِيَهَا رَجُلٌ ثُمَّ نَسِيَهَا". رَوَاهُ التِّرمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

720. (32) [1/224-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజం యొక్క సత్కార్యాల పుణ్యం నా ముందు ఉంచబడింది. మరియు మస్జిద్‌ను, ఊడ్చి, పరిశుభ్రంగా ఉంచటం వల్ల దొరికే పుణ్యం కూడా చూప బడింది. మరియు నా అనుచర సమాజం యొక్క చెడు కార్యాల పాపం కూడా నా ముందు ఉంచబడింది. వాటిలో అన్నిటి కంటే పెద్ద పాపం ఖుర్ఆన్ చదివి కంఠస్తం చేసి, నిర్లక్ష్యం, కృతఘ్నత వల్ల దాన్ని మరచి పోవటమని కూడా తెలుపడం జరిగింది. (తిర్మిజి', అబూ దావూ'ద్)

٧٢١ - [ ٣٣ ] ( صحيح ) (٢٢٤/١)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بَشِّرِ الْمَشَائِيْنَ فِيْ الظُّلَمِ إِلَى الْمَسَاجِدِ بِالنُّوْرِ التَّامِ يَوْمَ الْقِيَامَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ .

721. (33) [1/224-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చీకటిలో మస్జిదులకు వెళ్ళే వారికి శుభవార్త తెలియ జేయండి. దీనివల్ల తీర్పుదినం నాడు వారికి పరిపూర్ణ వెలుగు లభిస్తుంది." (తిర్మిజి', అబూ దావూ'ద్)

٧٢٢ - [ ٣٤ ] ( صحيح ) (٢٢٤/١)

وَرَوَاهُ ابْنُ مَاجَهَ عَنْ سَهْلِ بْنِ سَعْدٍ وَأَنَسٍ.

722. [1/224-దృఢం]

దీన్నే ఇబ్నె మాజహ్, సహల్ బిన్ స'అద్ మరియు అనస్ ద్వారా ఉల్లేఖించారు.[72]

٧٢٣ - [ ٣٥ ] ( ضعيف ) (٢٢٥/١)

عَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَأَيْتُمْ الرَّجُلَ يَتَعَاهَدُ الْمَسْجِدَ فَاشْهَدُوْا لَهُ بِالْإِيْمَانِ. فَإِنَّ الله تعالى

---

70) వివరణ-718: ఈ 'హదీసు' ద్వారా మస్జిదులను అందంగా అలంకరించరాదని, అనవసరంగా ధనాన్ని వృథా చేయరాదని, సామాన్యంగా, పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొనడం జరిగింది.

71) వివరణ-719: గర్వం మరియు పేరు, ప్రతిష్టల కోసం ఎత్తైన, అందమైన మస్జిదులను నిర్మిస్తారు, ప్రజలు, నిర్మించిన వారిని ప్రశంసిస్తారు. నిర్మించినవారు గర్వపడతారు. ఇది కూడా "చివరి ఘడియ సూచనే.

72) వివరణ-722: విశ్వాసం, సత్కార్యాల వల్ల తీర్పుదినం నాడు పరిపూర్ణ వెలుగు లభిస్తుంది. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "...వారి కాంతి, వారి ముందు మరియు వారి కుడివైపు నుండి ప్రసరిస్తూ ఉంటుంది. వారు ఇలా ప్రార్థిస్తారు: "ఓ మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణంచేయి మరియు మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా, నీవే ప్రతిదీ చేయగల సమర్థుడవు!" (అత్తహ్రీమ్, **66:8**)

يَقُوْلُ: (إِنَّمَا يَعْمُرُ مَسَاجِدَ اللهِ من آمَنَ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ؛٩: ١٨) رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارمي .

723. (35) [1/225-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఎవరికైనా మస్జిద్ నిర్వాహకులుగా ఉండటం చూస్తే, అతని విశ్వాసాన్ని గురించి సాక్ష్యం ఇవ్వండి. ఎందుకంటే అల్లాహ్: "మస్జిదులను -- అల్లాహ్‌ను, తీర్పు దినాన్ని విశ్వ సించిన వారే -- నిర్వ హిస్తారు" (అత్-తౌబహ్, **9:18**) అని పేర్కొన్నాడు.[73] (తిర్మిజి', ఇబ్ను మాజహ్, దార్మీ)

٧٢٤ - [ ٣٦ ] ( ضعيف ) (٢٢٥/١)

وَعَنْ عُثْمَانَ بْنِ مَظْعُوْنٍ قَالَ: يَا رَسُوْلَ اللهِ ائْذَنْ لَّنَا فِيْ الْاِخْتِصَاءِ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ مِنَّا مَنْ خَصَى وَلَا اخْتَصَى. إِنَّ خَصَاءُ أُمَّتِي الصِّيَامِ". فَقَالَ ائْذَنْ لَنَا فِيْ السِّيَاحَةِ. فَقَالَ: "إِنَّ سَيَاحَةَ أُمَّتِيْ الْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ". فَقَالَ: ائْذَنْ لَنَا فِيْ التَّرَهُّبِ. فَقَالَ: "إِنَّ تَرَهُّبَ أُمَّتِيْ الْجُلُوْسُ فِيْ الْمَسَاجِدِ انْتِظَارُ الصَّلَاةِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

724. (36) [1/225-బలహీనం]

'ఉస్మా'న్ బిన్ మ''జ్'ఊన్ (ర) ప్రవక్త (స)ను, 'ఓ ప్రవక్తా! మమ్మల్ని మగతనం తొలగించుకునే అనుమతి ఇవ్వండి,' అని విన్నవించుకోవటం జరిగింది. ప్రవక్త (స) సమాధానం ఇస్తూ, 'వాడు మా వాడు కాడు అంటే తన్ను తాను మగతనానికి దూరం చేసుకున్నవాడు ముస్లిమ్ కాడు. నా అనుచర సమాజం కోసం ఉపవాసం పాటించటమే పరిష్కారం.' ఆ తరువాత 'ఉస్మా'న్ (ర) పర్యటించే అనుమతి ఇవ్వమని కోరారు. దానికి ప్రవక్త (స) నా అనుచర సమాజానికి పర్యటించటం అంటే దైవమార్గంలో జిహాద్ చేయటం,' అని అన్నారు. ఆ తరువాత 'ఉస్మా'న్ (ర) సన్యాసత్వానికి అనుమతి ఇవ్వమని విన్నవించు కున్నారు.' దానికి ప్రవక్త (స) మస్జిదుల్లో కూర్చొని నమా'జు కొరకు వేచి ఉండటం నా అనుచర సమాజ సన్యాసత్వం,' అని అన్నారు.[74] (షర్'హ్ అస్సున్నహ్)

---

73) వివరణ-723: నిర్వహించటం, సంరక్షించటం, మర మ్మతు చేయించటం, పరిశుభ్రంగాఉంచటం, పరిశుభ్ర పరచటం, నమా'జు చదవటం, ఇతర బాధ్యతలు నిర్వర్తించటం మొదలైన వన్నీ విశ్వాస చిహ్నాలు. ఇటువంటి గుణాలు గలవాడే విశ్వాసి కాగలడు. ఖుర్ ఆన్‌లో కూడా దీన్ని సమర్థించడం జరిగింది.

74) వివరణ-724: ఇతరుల మగతనం తొలగించినా, తన్ను తాను మగతనానికి దూరం చేసినా రెండూ అధర్మం, నిషిద్ధం కూడా. ఒక హదీసులో మగతనాన్ని దూరం చేసేవాడూ, చేయించుకునే వాడూ ముస్లిములు కారు. అదేవిధంగా జంతువులను మగతనానికి దూరం చేయటం కూడా నిషిద్ధమే. జంతువులకు గాని, మానవులకు గాని ఇలా చేయటం సరాసరి నిషిద్ధం. ఈ 'హదీసు'లో ఉపవాసం పాటించటం - ఖస్సీ చేయటం - అంటే ఉపవాసం ఉంటే మనోకాంక్షలు కోరికలు తొలగిపోతాయి. అదేవిధంగా గుణపాఠం నేర్చుకోవ టానికి పర్యటన టూర్లు చేయవచ్చును. 'హదీసు'లో ప్రవక్త (స), "ఇస్లామ్‌లో సన్యాసత్వం లేదు" అంటే క్రైస్తవులు సృష్టించిన సన్యాసత్వం లేదు. ప్రాపంచిక వ్యవహా రాలన్నిటికీ దూరమై తన్నుతాను కష్టాలకు గురిచేసుకోవడం అంటే తన్ను తాను మగతనానికి దూరం చేయడం, మెడలో గొలుసులు వేసుకోవటం, ఒంటికి బూడిదలు పులుము కోవడం, ఒకే స్థితిలో కూర్చోవటం, తల క్రిందులుగా వ్రేలాడటం మొదలైనవి. ఇటువంటి శ్రమలు క్రైస్తవ సన్యాసులు భారత దేశపురుషుల, సాధులనుండి నేర్చుకున్నారు. ప్రవక్త (స) ఇస్లామ్‌లో సన్యాసత్వం లేదని ప్రవచించారు. ఒకవేళ వీరు కొంచమైనా ఆలోచిస్తే, ఇటువంటి వాటివల్ల ఏమీ లాభం లేదని తెలుసు కుంటారు. అల్లాహ్ ప్రాపంచిక అనుగ్రహాలన్నీ మన కోసం సృష్టించాడు. ఒకవేళ మనం వాటివల్ల లాభం పొందక పోతే, అవివేకులం అనబడతాము. అయితే మనం బుద్ధి జ్ఞానాలు ఉపయోగించి కట్టుబడి ఉండాలి. మన ప్రభువు ఏ స్థితిలో ఉంచితే ఆ స్థితిలో ఉండటమే అసలైన సన్యాసత్వం. సంతోషంగా కృతజ్ఞులై ఉండాలి. ఒకవేళ మంచి వంటకాలు, మంచి దుస్తులు, పళ్ళు తినిపిస్తే తినాలి, త్రాగాలి. అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. దానికి వ్యతిరేకంగా తినిపించినా, ధరింపజేసినా సంతోషంగా అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపు కోవాలి. ఆ పరమ రహస్యం అల్లాహ్‌కే తెలియాలి, అందులోనే మన క్షేమం ఉందని భావించాలి. **ఖుర్ఆన్‌లో** ఇలా ఉంది: "కాని సన్యాసత్వాన్ని వారే స్వయంగా కల్పించు కున్నారు. మేము దానిని వారిపై విధించలేదు" (అల్-హదీద్, **57:27**) అని. ఒక 'హదీసు'లో ఇలా ఉంది: "మీరు మీపై అవిశ్వాసులతో పోరాటాన్ని తప్పనిసరి

٧٢٥ - [ ٣٧ ] ( صحيح ) (٢٢٥/١)

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَائِشٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَأَيْتُ رَبِّيْ عَزَّ وَجَلَّ فِيْ أَحْسَنِ صُوْرَةٍ قَالَ: فَبِمَ يَخْتَصِمُ الْمَلَأُ الْأَعْلَى؟ قُلْتُ: أَنْتَ أَعْلَمُ قَالَ: فَوَضَعَ كَفَّهُ بَيْنَ كَتِفَيَّ فَوَجَدْتُ بَرْدَهَا بَيْنَ ثَدْيَيَّ. فَعَلِمْتُ مَا فِيْ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَتَلَا: (وَكَذَلِكَ نُرِيْ إِبْرَاهِيْمَ مَلَكُوْتَ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَلِيَكُوْنَ مِنَ الْمُوْقِنِيْنَ؛ ٦: ٧٥) رَوَاهُ الدَّارِمِيُّ مُرْسَلًا وَلِلتِّرْمِذِيِّ نَحْوَهُ عَنْهُ.

725. (37) [1/225-దృఢం]

'అబ్దుర్రహ్మాన్ బిన్ 'ఆయి'ష్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "కలలో నేను అల్లాహ్ (త)ను మంచి రూపంలో చూశాను. అల్లాహ్, 'నా సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించు కుంటున్నారు,' అని అడిగాడు. దానికి నేను, 'ఓ అల్లాహ్! అది నీకే బాగా తెలుసు,' అని అన్నాను. అల్లాహ్ (త) తన చేతిని నా భుజంపై పెట్టాడు. దానివల్ల గుండెలో చల్లదనం కలిగింది. ఇంకా భూమ్యాకాశాల వస్తువు లను నేను గ్రహించాను. ఆ తరువాత ప్రవక్త (స) ఈ వాక్యాన్ని పఠించారు: " మరియు ఈ విధంగా దృఢ నమ్మకం ఉన్న వారిలో చేరాలని, మేము ఇబ్రాహీమ్‌కు భూమ్యాకాశాలపై ఉన్న మా సామ్రాజ్య వ్యవస్థను చూపించాము." (అల్ అన్'ఆమ్, **6:75**). (దార్మీ / తాబయీ ప్రోక్తం, తిర్మిజి')

٧٢٦- (٣٨) ? (٢٢٦/١)

وعن ابن عبَّاس، ومعاذ بن جبل رضي الله عنهم، وزاد فيه: "قال يا محمد! هل تدري فيم يختصم الملأ الأعلي؟ قلت: "نعم، في الكفارات". والكفارات: المكث في المساجد بعد الصَّلوات، والمشْيُ علي الأقدامِ الي الجماعات، وابلاغُ الوُضوءِ في المَسكاره، فَمن فَعلَ ذلكَ عاشَ بخيرٍ، وماتَ بخيرٍ، وكانَ منْ خطيئتِه كيَومَ ولَدتْه اُمُّه، وقال: "يا محمَّدُ! اِذا صلَّيت فَقُلْ: (اللَّهمَّ اِنِّي أسأَلُكَ فِعْلَ الخيرَاتِ، و ترْكَ المُنكَرَاتِ، وحُبَّ المَسَاكِينِ، وإذا اردتَّ بِعبَادِكَ فِتنةً فَاقْبِضني إليكَ غيرَ مفتونٍ)". قال: والدَّرجَاتُ: إفشاءُ السَّلامِ، وإطْعَامُ الطَّعامِ، والصَّلاةُ بالليلِ والنَّاسُ نِيَامُ، ولفظُ هذا الحديثِ كما في "المصابيح" لم اَجِدْه عن عبد الرَّحمنِ اِلَّا في "شرح السنَّة".

726. (38) [1/226-?]

ఇబ్నె 'అబ్బాస్ మరియు ము'ఆజ్' బిన్ జబల్‌ల ద్వారా ఈ 'హదీసు' ఉల్లేఖించబడింది. అందులో ఈ పదాలు అధికంగా ఉన్నాయి, అల్లాహ్(త) : "ఓ ముహమ్మద్! సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటారో నీకు తెలుసా?" అని ప్రశ్నించాడు. దానికి నేను, 'అవును, వాళ్ళు పాపాల పరిహారం గురించి చర్చించుకుంటారు, వాటివల్ల వారికి క్షమాపణ లభిస్తుంది. అవి నమాజుల తర్వాత మస్జిదుల్లో కూర్చొని, మరో నమాజు కోసం వేచి ఉండటం, సామూహిక నమాజు కోసం నడచి, బాధలను, ఆటంకాలను భరిస్తూ వెళ్ళడం, పరిపూర్ణ వు'దూ చేయటం. ఇలా చేసే వారు మేలులోనే జీవిస్తారు. మేలులోనే మరణిస్తారు. పాపాల నుండి పరిశుద్ధు డౌతారు. అంటే అతని తల్లి అతన్ని జన్మ మిచ్చినట్లు." ఆ తరువాత అల్లాహ్ ఇలా ఆదేశించాడు: "ఓ ము'హమ్మద్! నమా'జు ముగించిన తర్వాత ఈ దు'ఆ పఠించు, *"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఫి'అలల్ 'ఖైరాతి, వతరకల్ మున్‌కరాతి వ 'హుబ్బల్ మసాకీని, ఫఇజా' అరద్ త బి' ఇబాదిక ఫిత్‌నతన్ ఫఖ్ బి'ద్నీ ఇలైక 'గైరమఫ్‌తూన్"* - 'ఓ అల్లాహ్! నేను నిన్ను సత్కార్యాలు చేసే భాగ్యం, చెడు పనులకు దూరంగా ఉండే, పేదలను ప్రేమించే భాగ్యం ప్రసాదించమని కోరుతున్నాను. ఒకవేళ నీవు నీ దాసులను కల్లోలాలకు గురిచేయాలని నిశ్చయించు కున్నప్పుడు, అంతకు ముందే నన్ను లేపుకో.' ఆ తరువాత ఈ విషయాలు ఉన్నత స్థానాలు ప్రసాదిస్తా యని అన్నారు: ఇస్లామీయ సంస్కృతులను వ్యాపింపజేయటం, అన్నం తినిపించటం, అందరూ పడుకొని ఉండగా రాత్రిపూట నమా'జు చేయటం. ఈ 'హదీసు'లో ఉన్న పదాలు మసాబిహ్‌లో ఉన్నట్లు

చేసుకోండి. ఇదే నా అనుచర సమాజ సన్యాసత్వం. పోరాటం సన్యాసత్వం కంటే ఎంతో ఉన్నత మైనది. ఎందుకంటే దైవం ప్రసాదించిన అనుగ్రహాలకు తన్ను తాను దూరం చేసుకుంటాడు. జిహాద్ చేసేవాడు తన ప్రాణాన్ని దైవాదేశంపై త్యాగంచేస్తాడు. క్రైస్తవుల వద్ద సన్యాసత్వం కంటే గొప్ప ఆచరణ లేదు. అదేవిధంగా ముస్లిముల వద్ద పోరాటం కంటే గొప్ప పుణ్యకార్యం లేదు. మరో 'హదీసు'లో ఇలా ఉంది, "ఇస్లామ్ శిఖరం పోరాటం, ఇంకా నా అనుచర సమాజం సన్యాసత్వం మస్జిదుల్లో నమా'జు కోసం వేచి ఉండటం."

٧٢٧ - [ ٣٩ ] ( صحيح ) (٢٢٦/١)

وَعَنْ أَبِيْ أُمَامَةَ رضى الله عنه عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "ثَلَاثَةٌ كُلُّهُمْ ضَامِنٌ عَلَى اللهِ عز وجل رَجُلٌ خَرَجَ غَازِيًا فِيْ سَبِيْلِ اللهِ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ حَتَّى يَتَوَفَّاهُ فَيُدْخِلُهُ الْجَنَّةَ أَوْ يَرُدَّهُ بِمَا نَالَ مِنْ أَجْرٍأَوْغَنِيْمَةٍ وَرَجُلٌ رَاحَ إِلَى الْمَسْجِدِ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ حَتَّى يَتَوَفَّاهُ فَيُدْخِلُهُ الْجَنَّةَ. أَوْ يَرُدَّهُ بِمَا نَالَ مِنْ أَجْرٍ وَغَنِيْمَةٍ. وَرَجُلٌ دَخَلَ بَيْتَهُ بِسَلَامٍ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

727. (39) [1/226-దృఢం]

అబూ ఉమామ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తుల బాధ్యత అల్లాహ్‌(త) తనపై వేసుకున్నాడు. 1. అల్లాహ్‌ మార్గంలో పోరాటం చేసేందుకు తన ఇంటి నుండి బయలు దేరిన వ్యక్తి, ఒకవేళ అతడు వీరమరణం పొందితే స్వర్గంలో ప్రవేశిస్తాడు. ఒకవేళ సజీవంగా ఉంటే ప్రతిఫలం మరియు యుద్ధధనంతో తిరిగివస్తాడు, 2. నమా'జు కోసం మస్జిద్‌కు వెళ్ళే వ్యక్తి, 3. తనఇంటి లోకి సలామ్‌ చేసి ప్రవేశించే వాడు. (అబూ దావూ'ద్‌)

٧٢٨ - [ ٤٠ ] ( حسن ) (٢٢٧/١)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ خَرَجَ مِنْ بَيْتِهِ متَطَهِّرًا إِلَى صَلَاةٍ مَكْتُوْبَةٍ فَأَجْرُهُ كَأَجْرِ الْحَاجِّ الْمُحْرِمِ وَمَنْ خَرَجَ إِلَى تَسْبِيْحِ الضُّحَى لَا يُنْصِبُهُ إِلَّا إِيَّاهُ فَأَجْرُهُ كَأَجْرِ الْمُعْتَمَرِ وَصَلَاة عَلَى أَثْرِ صَلَاةٍ لَا لَغْوَ بَيْنَهُمَا كِتَابٌ فِيْ عِلِّيِّيْنَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

---

'అబ్దుర్ర'హ్మాన్‌ ద్వారా నాకు లభించలేదు, ఇవి షర్‌హ్‌ సున్నహ్‌లో ఉన్నాయి.[75]

---

75) వివరణ-726: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) అల్లాహ్‌ను చూశారని, అయితే కలలో చూశారని తెలుస్తుంది. మరికొన్ని 'హదీసు'ల్లో మేల్కొని ఉండగా చూశారని తెలుస్తుంది. ఏది ఏమైనా రెండు స్థితుల్లోనూ చూడటం సాధ్యం. దీన్ని గురించి ప్రత్యేకంగా చెప్పలేం. తీర్పుదినం నాడు విశ్వాసులందరూ చూస్తారు. రూపానికి గుణం అనికూడా ఒక అర్థం ఉంది. అల్లాహ్‌ రూపం గురించి అల్లాహ్‌ కు తప్ప మరెవరికీ తెలియదు. అదేవిధంగా అల్లాహ్‌ ఉత్తమ నామాలు, చేయి, ముఖం, వినడం, చూడటం గురించి ఏది ఏమైనా వాస్తవం అల్లాహ్‌కే తెలుసు. ఇదంతా అల్లాహ్‌ అనుగ్రహం వల్లే జరుగుతుంది.దీన్ని సమర్థిస్తూ ఖుర్‌ఆన్‌ లోని: **"వ కజాలిక** నురీ ఇబ్రాహీమ.... " చివరి వరకు పేర్కొన్నారు. తఫ్సీర్‌ **ఇబ్నె కసీర్‌లో** ఈ పై ఆయతు వివరణలో ఇలా ఉంది, అల్లాహ్‌ **ఆదేశం:** "ఈ విధంగా మేము ఇబ్రాహీమ్‌ కు భూమ్యాకాశాల సూచనలను చూపెట్టాము. అంటే అల్లాహ్‌ తప్ప ఆరాధ్యులు, సృష్టికర్తలు, ప్రభువులు, పాలకులు, పోషకులు ఎవరూ లేరని వివరించాము." (అల్‌-అన్‌ఆమ్‌, **6:75**)

మరోచోట అల్లాహ్‌ **ఆదేశం:** "అంటే ప్రజలు భూమ్యా కాశాల్లోని అల్లాహ్‌ సృష్టితాలపై దృష్టిసారించాలి. మేము కోరితే వారిని భూమి లోనికి చొచ్చు కుపోయేలా చేయగలం, లేదా ఆకాశం నుండి రాతి ముక్కలు వారిపై వేయగలం. ఆలోచించేవారి కోసం ఈ సూచనలు ఉన్నాయి." (అల్‌ అ'అరాఫ్‌, **7:185**) ఇబ్నె జరీర్‌ ప్రకారం ఇబ్రాహీమ్‌ కళ్ళ ముందు ఆకాశ తెరలన్నీ తొలగిపోయాయి. ఇబ్రాహీమ్‌ ఆకాశంలో ఉన్న విషయాలన్నిటినీ చూడసాగారు. చివరికి అతని దృష్టి దైవసింహాసనం వరకు చేరింది. భూమ్యాకాశాల్లోని వస్తువులన్నిటినీ చూడసాగారు. కొందరు అధికంగా వివరిస్తూ ఇబ్రాహీమ్‌ మానవుల పాపాలను కూడా చూసారు, పాపాత్ముల్ని శపించారు, అప్పుడు అల్లాహు త'ఆలా, "వద్దు ఓ ఇబ్రాహీమ్‌ నేను నీకంటే నా దాసులపై అధికంగా కారుణ్యంతో వ్యవహరిస్తాను, ఇందులో ఆశ్చర్యం ఏముంది, తరువాత వారు పశ్చాత్తాపం చెందవచ్చు, క్షమాపణ కోరుకోవచ్చు' అని ఆదేశించాడు. ఇబ్నె 'అబ్బాస్‌ ఈ ఆయతును గురించి వివరిస్తూ, అల్లాహుత'ఆలా తన శక్తి ద్వారా ఇబ్రాహీమ్‌ కు భూమ్యా కాశాల్లోని రహస్య, బహిరంగ విషయాలన్నిటినీ చూపించాడు. దేన్నీ దాచిఉంచలేదు. ఇంకా ఇబ్రాహీమ్‌ పాపాత్ములను శపించినపుడు, అల్లాహ్‌ (త) అలాకాదు అని, తని శాపాన్ని రద్దుచేసాడు. ఆతరువాత ఇబ్రాహీమ్‌ తన సామాన్య స్థితికి మరలారు.అతని ముందు నుండి ఆ తెర తొలగిపోయింది. లేదా ఆతను తన హృదయ దృష్టితో చూసి ఉండవచ్చు. ఏదిఏమైనా దైవానుగ్రహంతో చూడగలిగాడు. (అహ్మద్‌), తిర్మిజి' ఉల్లేఖించిన ఒక 'హదీసు'లో ఇలా ఉంది, "కలలో అల్లాహ్‌ (త) చాలా అందమైన వ్యక్తి రూపంలో నా వద్దకు వచ్చాడు. 'ఓ ము'హమ్మద్‌! దైవదూతలు ఏం చర్చించుకుంటున్నారో నీకు తెలుసా?' అని అడిగాడు. దానికి నేను, 'ఓ ప్రభూ! నాకు తెలియదు,' అని అన్నాను. తన చేతిని నా రెండు భుజాల మధ్య పెట్టాడు. చేతి చల్లదనాన్ని నా హృదయంలో గ్రహించాను. అప్పుడు ప్రతి వస్తువు నాకు కనిపించ సాగింది. నేనన్నిటినీ చూడసాగాను.

728. (39) [1/227-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన ఇంటి నుండి వు'దూ చేసి బయలుదేరి విధి నమా'జు కొరకు మస్జిద్‌లోకి వచ్చిన వ్యక్తికి ఇ'హ్‌రామ్ ధరించిన 'హాజీకి లభించినంత పుణ్యం లభిస్తుంది. అదే విధంగా చాష్త్ నమా'జు కోసం ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తికి 'ఉమ్‌రహ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా ఒక నమా'జు తర్వాత మరో నమా'జు కోసం వేచిఉండటం, రెండు నమా'జుల మధ్య అశ్లీల విషయాలు మాట్లాడ కుండా ఉండటం అనే సత్కార్యం ఇల్లియ్యీన్‌లో వ్రాయ బడు తుంది.[76] ('అ'హ్మద్, అబూ దావూద్)

٧٢٩ - [ ٤١ ] ( ضعيف ) (٢٢٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا مَرَرْتُمْ بِرِيَاضِ الْجَنَّةِ فَارْتَعُوْا". قِيْلَ: يَا رَسُوْلَ اللهِ وَمَا رِيَاضُ الْجَنَّةِ؟ قَالَ: "اَلْمَسَاجِدُ". قُلْتُ: وَمَا الرَّتْعُ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "سُبْحَانَ اللهِ وَالْحَمْدُ للهِ ولَا إِلَهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ". رَوَاهُ التِّرْمِذِيُّ.

729. (41) [1/227-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స), "మీరు స్వర్గ వనాల్లో ప్రవేశిస్తే, అక్కడి ఫలాలను తినండి,' అని ప్రవచించారు. 'ఓ ప్రవక్తా! స్వర్గవనాలు అంటే ఏమిటి?' అని విన్నవించుకోవటం జరిగింది. దానికి ప్రవక్త (స) మస్జిదులు,' అని అన్నారు. 'అక్కడి ఫలాలు అంటే ఏమిటి?' అని ప్రశ్నించటం జరిగింది. దానికి ప్రవక్త (స), ''సుబ్'హానల్లాహి, వల్'హమ్‌దులిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్,' అని పలకటం అని అన్నారు."[77] (తిర్మిజి')

٧٣٠ - [ ٤٢ ] ( حسن ) (٢٢٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَتَى الْمَسْجِدَ لِشَيْءٍ فَهُوَ حَظُّهُ".رَوَاهُ أَبُوْ دَاوُدَ.

730. (42) [1/227-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఏ ఉద్దేశ్యంతో మస్జిద్‌కువస్తే, అదే అతనికి లభిస్తుంది." [78] (అబూ దావూ'ద్)

٧٣١ - [ ٤٣ ] ( ضعيف ) (٢٢٨/١)

وَعَنْ فَاطِمَةَ بِنْتِ الْحُسَيْنِ عَنْ جَدَّتِهَا فَاطِمَةُ الْكُبْرَى رَضِيَ اللهُ عَنْهُمْ قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَى الله عليه وسلم إِذَا دَخَلَ الْمَسْجِدَ صلى على محمد وسلم وَقَالَ: "رَبِّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ أَبْوَابَ رَحْمَتِكَ". وَإِذَا خَرَجَ صلى على محمد وسلم وَقَالَ: رَبِّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ أَبْوَابَ فَضْلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَحْمَدُ وَابْنُ مَاجَهْ. وَفِيْ رِوَايَتِهِمَا قَالَتْ: إِذَا دَخَلَ الْمَسْجِدَ وَكَذَا إِذَا خَرَجَ قَالَ: "بِسْمِ اللهِ وَالسَّلَامُ عَلَى رَسُوْلِ اللهِ". بَدَلَ: صَلَّى عَلَى مُحَمَّدٍ وَسَلَّمَ. وَقَالَ التِّرْمِذِيُّ لَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ وَفَاطِمَةُ بِنْتُ الْحُسَيْنِ لَمْ تَدْرُكْ فَاطِمَةَ الْكُبْرَى.

731. (43) [1/228-బలహీనం]

ఫా'తిమహ్ బిన్‌తె 'హుసైన్ (ర) తన నాన్నమ్మ ఫా'తిమహ్ (ర) ద్వారా కథనం: ప్రవక్త(స) మస్జిద్‌లోకి ప్రవేశించినపుడు ము'హమ్మద్‌పై దరూద్, సలామ్ పంపుతారు. అంటే ఇలా అంటారు, "అల్లా హుమ్మ 'సల్లి అలా ము'హమ్మదిన్ వ సల్లిమ్" ఆ తరువాత ఈ

76) వివరణ-728: ఇల్లియ్యీన్ 7వ ఆకాశం లేదా దైవదూతల కార్యాలయం. పుణ్యాత్ముల సత్కార్యాలు ఎక్కి వెళతాయి. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "అలాకాదు. నిశ్చయంగా, ధర్మ నిష్ఠాపరుల (పుణ్యాత్ముల) కర్మపత్రం మహోన్నత గ్రంథం (ఇల్లియ్యీన్)లో ఉంది. మరి ఇల్లియ్యీన్ అంటే నీవు ఏమను కుంటున్నావు? అది వ్రాసిపెట్టబడిన ఒక గ్రంథం. దానికి (అల్లాహ్ కు) సన్నిహితులైన వారు (దైవదూతలు) సాక్ష్యంగా ఉంటారు." (అల్ ముతఫ్ఫిఫీన్, **83:18-21**)

77) వివరణ-729: మస్జిదులను స్వర్గవనాలని ఎందుకు అనటం జరిగిందంటే, అందులో ఆరాధించటం వల్ల స్వర్గ వనాలు ప్రాప్త మవుతాయి. అదేవిధంగా ఫలాలు అంటే దైవ ధ్యానం, దైవస్మరణ. తోటలో పండ్లు తినటం వల్ల సంతోషం కలిగినట్లు, మస్జిదుల్లో దైవస్మరణ చేయటం వల్ల అమిత సంతోషం కలుగుతుంది.

78) వివరణ-730: ఒకవేళ దైవారాధన నిమిత్తం వస్తే అతనికి పుణ్యం లభిస్తుంది. మరే ఉద్దేశ్యంతో వస్తే అతనికి అదే లభిస్తుంది. ఎందుకంటే కర్మలు సంకల్పంపై ఆధారపడి ఉంటాయి.

దు'ఆ చదువుతారు. "రబ్బి'గ్ఫిర్‌లీ జు'నూబీ వఫ్‌ త'హ్‌లీ అబ్‌వాబ రహ్‌మతిక" - 'ఓ నా ప్రభూ! నా పాపాలను క్షమించు, ఇంకా నీ కారుణ్య ద్వారాలను నా కొరకు తెరువు.' (తిర్మిజి', అ'హ్మద్, ఇబ్నె మాజహ్)

ఇంకా అ'హ్మద్, ఇబ్నె మాజహ్ లో ఈ పదాలు ఉన్నాయి, "ప్రవక్త (స) మస్జిద్‌లోకి వెళ్ళినా, బయటకు వచ్చినా, "బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి," అని పలుకుతారు. అంటే, "సల్లి అలా ము'హమ్మదిన్"కి బదులు "బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలుల్లాహ్," అని పలుకుతారు.

తిర్మిజీ' దీని పరంపర సరిగా లేదని ఫా'తిమ నాన్నమ్మ ఫా'తిమతో కలవలేదని, వీరిద్దరి మధ్య పరంపరలో ఒక ఉల్లేఖన కర్త తప్పిపోయాడని పేర్కొన్నారు.

٧٣٢ - [ ٤٤ ] ( حسن ) (٢٢٨/١)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ:نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنْ تَنَاشُدِ الْأَشْعَارِ فِيْ الْمَسْجِدِ وَعَنِ الْبَيْعِ وَالْإِشْتِرَاءِ فِيْهِ وَأَنْ يَّتَحَلَّقَ النَّاسُ يَوْمَ الْجُمْعَةِ قَبْلَ الصَّلَاةِ فِيْ الْمَسْجِدِ.رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ .

732. (44) [1/228-ప్రామాణికం]

అమ్ర్ బిన్ షు'ఐబ్ తన తండ్రి, తాతల ద్వారా కథనం: ప్రవక్త (స) మస్జిదులో అసత్యపు కవిత్వం పలకటాన్ని, అమ్మటాన్ని, కొనటాన్ని, శుక్ర వారం నాడు నమా'జుకు ముందు వృత్తాకారంగా కూర్చోవటాన్ని నిషేధించారు. (అబూ దావూ'ద్, తిర్మిజి')

٧٣٣ - [ ٤٥ ] ( صحيح ) (٢٢٨/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَأَيْتُمْ مَنْ يَّبِيْعُ أَوْ يَبْتَاعُ فِيْ الْمَسْجِدِ فَقُوْلُوْا: لَا أَرْبَحَ اللهُ تِجَارَتَكَ. وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ فِيْهِ ضَالَّةً فَقُوْلُوْا: لَارَدَّ اللهُ عَلَيْكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

733. (45) [1/228-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ఎవరైనా వ్యాపారం చేస్తూ ఉండగా మీరు చూస్తే, 'నీ వ్యాపారంలో అల్లాహ్ లాభం ప్రసాదించ కూడదు గాక!' అని చెప్పండి. అదేవిధంగా ఎవరైనా మస్జిద్‌లో పోయిన వస్తువును వెతుకుతుంటే, 'అల్లాహ్ నీ వస్తువును నీకు తిరిగి అప్పగించకూడదు గాక!' అని చెప్పండి."[79] (తిర్మిజి', దార్మీ)

٧٣٤ - [ ٤٦ ] ( حسن ) (٢٢٨/١)

وَعَنْ حَكِيْمِ بْنِ حِزَامٍ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّسْتَقَادَ فِيْ الْمَسْجِدِ وَأَنْ يُّنْشَدَ فِيْهِ الْأَشْعَارُ وَأَنْ تُقَامَ فِيْهِ الْحُدُوْدُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ فِيْ سُنَنِهِ.

وَصَاحِبُ جَامِعِ الْأُصُوْلِ فِيْهِ عَنْ حَكِيْمٍ .

734. (46) [1/228-ప్రామాణికం]

'హకీమ్ బిన్ 'హి'జామ్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో ప్రతీకారం తీర్చుకోవటం, అధర్మ కవిత్వాన్ని చదవటం, శిక్షలు జారీ చేయటం మొదలైనవాటిని నిషేధించారు. (అబూ దావూ'ద్)

మరియు జామి'ఉల్ ఉ'సూల్‌లో 'హకీమ్ బిన్ 'హి'జామ్ ద్వారా కూడా ఈ 'హదీసు' పేర్కొనబడినది.

٧٣٥ - [ ٤٧ ] ( لم تتم دراسته ) (٢٢٩/١)

وَفِيْ الْمَصَابِيْحِ عَنْ جَابِرٍ.

735. (47) [1/229-అపరిశోధితం]

మరియు మ'సాబీ'హ్‌లో జాబిర్ (ర) ద్వారా కూడా ఈ 'హదీసు' పేర్కొనబడినది.

٧٣٦ - [ ٤٨ ] ( صحيح ) (٢٢٩/١)

وَعَنْ مُعَاوِيَةَ بْنِ قُرَّةَ عَنْ أَبِيْهِ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم نَهَى عَنْ هَاتَيْنِ الشَّجَرَتَيْنِ يَعْنِيْ الْبَصَلَ وَالثُّوْمَ وَقَالَ: "مَنْ أَكَلَهُمَا فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا". وَقَالَ:" إِنْ كُنْتُمْ لَابُدَّ آكِلِيْهِمَا فَأَمِيْتُوْهُمَا طَبْخًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

736. (48) [1/229-దృఢం]

ము'ఆవియహ్ బిన్ ఖుర్రహ్ తన తండ్రిద్వారా కథనం: ప్రవక్త (స) పచ్చి వెల్లుల్లి, ఉల్లి తినటాన్ని నిషేధించారు. ఇంకా పచ్చి ఉల్లి, వెల్లుల్లి తిన్నవారు మా మస్జిద్ దరికి రాకూడదు, ఒకవేళ తినాలనుకుంటే వండి తినవచ్చు,' అని అన్నారు. (అబూ దావూ'ద్)

٧٣٧ - [ ٤٩ ] ( صحيح ) (٢٢٩/١)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْأَرْضُ كُلُّهَا مَسْجِدٌ إِلَّا الْمَقْبَرَةَ وَالْحَمَّامَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

---

79) వివరణ-733: మస్జిద్‌లో వ్యాపారం చేయటం అధర్మం. బయట ఎక్కడో పోయిన దాన్ని మస్జిద్‌లో వెతక్కూడదు. ఎందుకంటే మస్జిద్ అందుకోసం నిర్మించ బడలేదు.

٧٣٨ - [ ٥٠ ] ( ضعيف ) (٢٢٩/١)

وَعَنْ ابْنِ عمَرَ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُصَلَّى فِيْ سَبْعَةِ مَوَاطِنَ: فِيْ الْمَزْبَلَةِ وَالْمَجْزَرَةِ وَالْمَقْبَرَةِ وَقَارِعَةِ الطَّرِيْقِ وَفِيْ الْحَمَامِ وَفِيْ مَعَاطِنِ الْإِبْلِ وَفَوْقَ ظَهْرِ بَيْتِ اللهِ". رواه الترمذي وابن ماجه.

737. (49) [1/229-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భూమంతా మస్జిద్ వంటిదే. అంటే భూమంతా నమా'జుకు యోగ్యమైనదే. స్మశానం, స్నానల గది (బాత్రూమ్) తప్ప." (అబూ దావూ'ద్, తిర్మిజి')

738. (50) [1/229-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) 7 ప్రదేశాల్లో నమా'జు చదవటాన్ని నిషేధించారు: 1. చెత్త, మలమూత్రాలు వేసే చోట, 2. జంతువులను జిబహ్ చేసే స్థలం, 3. సమాధులు ఉన్న ప్రదేశం అంటే స్మశానం, 4. మార్గం మధ్య, 5. మరుగు దొడ్డి మరియు స్నానాల గది, 6. ఒంటెలను కట్టి ఉంచే ప్రదేశం, 7. కాబా గృహం కప్పుపైన.[80] (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

٧٣٩ - [ ٥١ ] ? (٢٢٩/١)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلُّوْا فِيْ مَرَابِضِ الْغَنَمِ وَلَا تُصَلُّوْا فِيْ أَعْطَانِ الْإِبْلِ". رواه الترمذي.

739. (51) [1/229-?]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేకలను కట్టే ప్రదేశంలో నమా'జు చదవవచ్చు. ఒంటెలను కట్టే ప్రదేశంలో నమా'జు చదవకండి."[81] (తిర్మిజి')

٧٤٠ - [ ٥٢ ] ( حسن ) (٢٣٠/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: لَعَنَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم زَائِرَاتِ الْقُبُوْرِ وَالْمُتَّخِذِيْنَ عَلَيْهَا الْمَسَاجِدَ وَالسُّرُجَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ .

740. (52) [1/230-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) సమాధులను దర్శించే స్త్రీలను, సమాధులపై మస్జిదులు నిర్మించే వారిని, సమాధులపై దీపాలు వెలిగించేవారిని శపించారు. (అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి')

٧٤١ - [ ٥٣ ] ( حسن ) (٢٣٠/١)

وَعَنْ أَبِيْ أَمَامَةَ قَالَ: إِنَّ حِبْرًا مِّنَ الْيَهُوْدِ سَأَلَ النَّبِيَّ صلى الله عليه وسلم: أَيُّ الْبِقَاعِ خَيْرٌ؟ فَسَكَتَ عَنْهُ وَقَالَ: "أَسْكُتُ حَتَّى يَجِيْءَ جِبْرِيْلُ". فَسَكَتَ وَجَاءَ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ. فَسَأَلَ. فَقَالَ: مَا الْمَسْؤُوْلُ عَنْهَا بِأَعْلَمَ مِنْ السَّائِلِ وَلَكِنْ أَسْأَلَ رَبِّيْ تَبَارَكَ وَتَعَالى. ثُمَّ قَالَ جِبْرِيْلُ: يَا مُحَمَّدُ إِنِّيْ دَنَوْتُ مِنَ اللهِ دُنُوا مَا دَنَوْتُ مِنْهُ قَطُّ. قَالَ: وَكَيْفَ كَانَ يَاجِبْرِيْلُ؟ قَالَ: كَانَ بَيْنِيْ وَبَيْنَهُ سَبْعُوْنَ أَلْفَ حِجَابٍ مِّنْ نُوْرٍ. فَقَالَ: شَرُّ الْبِقَاعِ أَسْوَاقُهَا وَخَيْرُ الْبِقَاعِ مَسَاجِدُهَا، و رَوَاهُ ابْنُ حَبَّانَ فِي صَحِيْحِ عَنْ ابْنِ عُمَر .

741. (53) [1/230-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు యూదుల బృందం ఒకటి వచ్చి, అన్ని ప్రదేశాల కంటే మంచిది, ఉన్నతమైన ప్రదేశం ఏది,' అని విన్నవించు కున్నారు. అప్పుడు ప్రవక్త (స) మౌనంగా ఉన్నారు. జిబ్రీల్ (అ) వచ్చే వరకు మౌనంగా ఉందామని సంకల్పించుకున్నారు. జిబ్రీల్ (అ) రానే వచ్చారు. ప్రవక్త (స)అతన్ని అడిగారు. దానికి జిబ్రీల్ (అ), 'నాకూ తెలియదు, అయితే నేను అల్లాహ్(త) తో కనుక్కొని చెప్పగలను,' అని అన్నారు. జిబ్రీల్ (అ) అల్లాహ్ (త) వద్దకు వెళ్ళి కనుక్కొని తిరిగి వచ్చి, ప్రవక్త (స) తో, "ఈ నాడు అల్లాహ్ ఎంత దగ్గరయ్యాడంటే, ఇంతకు ముందు ఎన్నడూ అంత దగ్గర కాలేదు" అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'ఎంత దగ్గర అయ్యాడు,' అని అడిగారు. దానికి జిబ్రయీల్ (అ), 'ఎంత దగ్గర అయ్యా డంటే నాకూ అల్లాహ్ (త) కు మధ్య కేవలం

---

80) వివరణ-738: 1, 2 స్థానాలు మలమూత్రాల వల్ల అక్కడ నమా'జు చదవరాదు. మూడవది విగ్రహారాధకులు, సమాధి ఆరాధకులను అనుకరణ అవుతుంది. కనుక ధర్మం కాదు. నాల్గవది దారిలో ఇతరులకు ఇబ్బంది కలుగుతుంది గనుక. ఐదవది మలమూత్రాలు ఉంటాయి గనక. ఆరవది భయం మరియు ఆందోళనకరంగా ఉంటుంది గనుక. ఏడవది బైతుల్లాహ్ పట్ల అసభ్యంగా ఉంటుంది గనుక.

81) వివరణ-739: మేక చాలా బలహీనమైన జంతువు. మేకల శాలలో నమా'జు చదవవచ్చును. ఎందుకంటే దానివల్ల ఎటు వంటి ప్రమాదం లేదు. ఒంటెల వల్ల కరిచే కాళ్ళతో తన్నే భయం ఉంటుంది. అక్కడ ప్రశాంతంగా ఉండదు. అందువల్ల ఒంటెల శాలలో నమా'జు చదవరాదు.

أَمْرِ دُنْيَاهُمْ. فَلَا تُجَالِسُوْهُمْ فَلَيْسَ للهِ فِيْهِمْ حَاجَةٌ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

743. (55) [1/231-బలహీనం]

హసన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భవిష్యత్తులో ఒక కాలం రాబోతుంది. ప్రజలు మస్జిదుల్లో ప్రాపంచిక విషయాల గురించి మాట్లాడు తారు. ఇటువంటి కాలం మీకు దక్కితే, ఇటు వంటి వారి వద్ద మీరు కూర్చోకండి. ఎందు కంటే అల్లాహ్‌కు ఇటువంటి వారి అవసరం లేదు." (బైహఖీ- షు'అబిల్ ఈమాన్)

٧٤٤ - [ ٥٦ ] ( صحيح ) (٢٣١/١)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدٍ قَالَ: كُنْتُ نَائِمًا فِيْ الْمَسْجِدِ فَحَصَبَنِيْ رَجُلٌ فَنَظَرْتُ فَإِذَا عُمَرُ بْنُ الْخَطَّابِ فَقَالَ اذْهَبْ فَأْتِنِيْ بِهَذَيْنِ فَجِئْتُهُ بِهِمَا. فَقَالَ: مِمَّنْ أَنْتُمَا أَوْ مِنْ أَيْنَ أَنْتُمَا. قَالَا: مِنْ أَهْلِ الطَّائِفِ. قَالَ: لَوْ كُنْتُمَا مِنْ أَهْلِ الْمَدِيْنَةِ لَأَوْجَعْتُكُمَا تَرْفَعَانِ أَصْوَاتَكُمَا فِيْ مَسْجِدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. رواه البخاري.

744. (56) [1/231-దృఢం]

సాయిబ్ బిన్ య'జీద్ (ర) కథనం: నేను మస్జిద్‌లో పడుకుని ఉన్నాను. ఒక వ్యక్తి నన్ను పిలుస్తూ కంకర రాయి విసిరాడు. నేను చూసేసరికి ఆ కంకర రాయి విసిరిన వారు 'ఉమర్ (ర). నేను అతని (ర) వద్దకు వెళ్ళాను. అతను నన్ను మస్జిద్‌లో కూర్చొని మాట్లాడు కుంటున్న ఆ ఇద్దరు వ్యక్తుల్ని పిలుచుకురమ్మని, చెప్పారు. నేను వెళ్ళి ఆ ఇద్దరు వ్యక్తుల్ని పిలుచు కొనివచ్చాను. 'ఉమర్ (ర) వారితో, 'మీరెవరు? మీరు ఎక్కడి నుండి వచ్చారు,' అనిఅడిగారు. దానికి వారు, 'మేము 'తాయిఫ్ నుండి వచ్చాము,' అని అన్నారు. అప్పుడు 'ఉమర్ (ర), 'ఒకవేళ మీరు మదీనహ్ వాసులయి ఉంటే, మిమ్మల్ని శిక్షించేవాడిని, ప్రవక్త (స) యొక్క ఈ మస్జిద్‌లో కూర్చొని మీరు బిగ్గరగా మాట్లాడుతారా?' అని అన్నారు.[84] (బు'ఖారీ)

٧٤٥ - [ ٥٧ ] ( لم تتم دراسته ) (٢٣٢/١)

وَعَنْ مَالِكٍ قَالَ: بَنَى عُمَرَ رَحْبَةً فِيْ نَاحِيَةِ الْمَسْجِدِ تُسَمَّى الْبُطَيْحَاءُ. وَقَالَ مَنْ كَانَ يُرِيْدُ أَنْ يَّلْغَطَ أَوْ يُنْشَدَ شِعْرًا أَوْ يَرْفَعَ صَوْتَهُ فَلْيَخْرُجْ إِلَى هَذِهِ الرَّحْبَةِ. رَوَاهُ فِيْ الْمُوَطَّأ.

వెలుగు యొక్క 70 వేల తెరలు మాత్రమే మిగిలి ఉన్నాయి.' 'అప్పుడు అల్లాహ్ (త) ప్రదేశాలన్నిటిలో నీచమైనది బజారు, ప్రదేశాలన్నిటిలో ఉత్తమమైనది మస్జిద్,' అని ఆదేశించాడని తెలిపారు.[82] (ఇబ్నె 'హిబ్బాన్ / దృఢం)

## మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

٧٤٢ - [ ٥٤ ] ( صحيح ) (٢٣١/١)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ جَاءَ مَسْجِدِيْ هَذَا لَمْ يَأْتِ إِلَّا لِخَيْرٍ يَتَعَلَّمُهُ أَوْ يُعَلِّمُهُ فَهُوَ بِمَنْزِلَةِ الْمُجَاهِدِ فِيْ سَبِيْلِ اللهِ وَمَنْ جَاءَ لِغَيْرِ ذَلِكَ فَهُوَ بِمَنْزِلَةِ الرَّجُلِ يَنْظُرُ إِلَى مَتَاعِ غَيْرِهِ". رَوَاهُ ابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

742. (54) [1/231-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "నా మస్జిదైన, మస్జిదె నబవీకి ఏదైనా మంచి నేర్చుకోవటానికి, లేదా నేర్పించటానికి లేదా మంచి చేయటానికి లేదా చేయించటానికి వచ్చిన వ్యక్తి దైవమార్గంలో పోరాటం చేస్తున్న వీరుడి వంటివాడు. ఇవి తప్ప మరే ఉద్దేశ్యంతో వచ్చినా వాడు ఇతరుల సామాన్ల వైపు చూసే అసూయపరుడి వంటివాడు."[83] (ఇబ్నె మాజహ్, బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

٧٤٣ - [ ٥٥ ] ( ضعيف ) (٢٣١/١)

وَعَنْ الْحَسَنِ مُرْسَلًا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَأْتِيْ عَلَى النَّاسِ زَمَانٌ يَكُوْنُ حَدِيْثُهُمْ فِيْ مَسَاجِدِهِمْ فِيْ

82) వివరణ-741: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) దైవాజ్ఞ రానిదే సమాధానం ఇచ్చేవారు కాదని తెలిసింది. అందువల్లే ఆయన విధేయత అల్లాహ్ (త) విధేయత అవుతుంది. అందువల్లే అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో, "మరియు అతను తన మనోకాంక్షలను అనుసరించి మాట్లాడడు,ఇది (అతను పలుకుతున్నది) అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వహీ)మాత్రమే." అని పేర్కొనబడింది. (అన్నజ్మ్, **53:3-4**).

83) వివరణ-742: దీన్నిబట్టి తెలిసిన విషయం ఏమి టంటే, మస్జిదె నబవీ లేదా ఇతర ఏ మస్జిదులకు వెళ్ళినా మంచి ఉద్దేశ్యంతో వెళ్ళాలి. చెడు సంకల్పంతో వెళితే విచారమే విచారం కలుగుతుంది.

84) వివరణ-744: మొదటి 'హదీసు' ద్వారా మస్జిద్‌లో ప్రాపంచిక విషయాలు మాట్లాడరాదని, ఈ 'హదీసు' ద్వారా మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడరాదని తెలిసింది. ఈ రెండూ మస్జిద్ నియమాలకు వ్యతిరేకం.

745. (57) [1/232-అపరిశోధితం]

మాలిక్ (ర) కథనం: 'ఉమర్ (ర) మస్జిద్‌లో ఒక మూల ఒక గట్టులా చేయించారు. దాన్ని బు'త్తై'హా' అని అనేవారు. 'ఉమర్ (ర) ప్రజల నుద్దేశించి, శబ్దం చేయదలచుకున్నవారు, మాట్లాడదలచు కున్నవారు, కవిత్వం చదవాలనుకున్న వారు, బిగ్గరగా మాట్లాడాలనుకున్న వారు, ఈ గట్టుపైకి వచ్చి తమ ఉద్దేశ్యం పూర్తిచేసుకోవాలి,' అని అన్నారు. (ముఅ'త్తా)

ఇది 'ఉమర్ (ర) ముందు చూపు. మస్జిద్‌లో ఒక మూల గట్టులా నిర్మించారు. ప్రజలు అక్కడ కూర్చొని ప్రాపంచిక విషయాలు మాట్లాడుకునే వారు. ఈ ఆధునిక కాలంలో కూడా ఇలాంటి ఏర్పాటు ఉంటే మస్జిద్‌ను అవమాన పరచటం జరుగదు.

٧٤٦ - [ ٥٨ ] ( صحيح ) (٢٣٢/١)

وَعَنْ أَنَسٍ: رَأَى النَّبِيُّ صلى الله عليه وسلم نُخَامَةً فِيْ الْقِبْلَةِ فَشَقَّ ذَلِكَ عَلَيْهِ حَتَّى رُئِيَ فِيْ وَجْهِهِ فَقَامَ فَحَكَّهُ بِيَدِهِ فَقَالَ: "إِنَّ أَحَدَكُمْ إِذَا قَامَ فِيْ صَلَاتِهِ فَإِنَّمَا يُنَاجِيْ رَبَّهُ أَوْ إِنَّ رَبَّهُ بَيْنَهُ وَبَيْنَ الْقِبْلَةِ فَلَا يَبْزُقَنَّ أَحَدُكُمْ قبلَ قِبْلَتِهِ وَلَكِنْ عَنْ يَسَارِهِ أَوْ تَحْتَ قَدَمِهِ " ثُمَّ أَخَذَ طَرَفَ رِدَائِهِ فَبَصَقَ فِيْهِ ثُمَّ رَدَّ بَعْضَهُ عَلَى بَعْضٍ فَقَالَ: "أَوْ يَفْعَلُ هَكَذَا". رَوَاهُ الْبُخَارِيُّ.

746. (58) [1/232-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఖిబ్లావైపు ముక్కు చీమిడి, మలం పడిఉండటాన్ని చూసి చాలా ఆందోళనకు గురయ్యారు. ముఖవర్చస్సు మారి పోయింది. ప్రవక్త (స) నిలబడి దాన్ని తన చేత్తో గోకి శుభ్రపరిచారు. ఆ తరువాత, 'ఒకవ్యక్తి నమా'జుకు నిలబడితే, అతడు తన ప్రభువుతో సంభాషిస్తాడు. అప్పుడు అతని ప్రభువు అతనికి ఖిబ్లాకు మధ్య ఉంటాడు. అందువల్ల ఎవరూ ఖిబ్లావైపు ఉమ్మివేయ రాదు. తన ఎడమవైపుగాని లేదా తన పాదం క్రిందగానీ ఉమ్మివేయాలి. అనంతరం తన దుప్పటి ఒక చివర చేత్తో పట్టుకొని అందులో ఉమ్మి, దాన్ని నలిపివేసి, ఈ విధంగా చేయండి,' అని అన్నారు.[85] (బు'ఖారీ)

٧٤٧ - [ ٥٩ ] ( صحيح ) (٢٣٢/١)

وَعَنِ السَّائِبِ بْنِ خَلَّادٍ - وَهُوَ رَجُلٌ مِنْ أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. أَنَّ رَجُلًا أَمَّ قَوْمًا فَبَصَقَ فِيْ الْقِبْلَةِ وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَنْظُرُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم حِيْنَ فَرَغَ: "لَا يُصَلِّيْ لَكُمْ". فَأَرَادَ بَعْدَ ذَلِكَ أَنْ يُصَلِّيْ لَهُمْ فَمَنَعُوْهُ وَأَخْبَرُوْهُ بِقَوْلِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَذَكَرَ ذَلِكَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: نَعَمْ وَحَسِبْتُ أَنَّهُ قَالَ: "إِنَّكَ آذَيْتَ اللهَ وَرَسُوْلَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

747. (59) [1/232-దృఢం]

సాయి'బ్ బిన్ 'ఖల్లాద్ (ర) కథనం: ఒక వ్యక్తి తన జాతి వారికి నమా'జు చదివిస్తున్నాడు. నమా'జులో ఖిబ్లా వైపు ఉమ్మివేసాడు. ప్రవక్త(స) అతడు ఉమ్మివేస్తుండగా చూశారు. నమా'జు ముగించిన తర్వాత ప్రవక్త (స) నమా'జు చదివిన వారితో, 'ఇక ముందు ఈ ఇమాము నమా'జు చదివించ రాదు,' అని అన్నారు. తరువాత ఆ వ్యక్తి నమా'జు చదివించడానికి సిద్ధమయ్యాడు. ముఖ్తదీలు అతన్ని అడ్డుకొని ప్రవక్త (స) చెప్పిన విషయాన్ని అతనికి తెలిపారు. అనంతరం ఆ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగింది విన్నవించు కున్నాడు. దానికి ప్రవక్త (స), 'అవును, నేనే నిన్ను నమా'జు చదివించరాదని చెప్పాను. ఎందుకంటే నీవు చాలా పెద్ద అపరాధివి. నమా'జులో ఖిబ్లావైపు ఉమ్మి, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు అవిధేయత చూపావు,' అని అన్నారు. (అబూ దావూ'ద్)

٧٤٨ - [ ٦٠ ] ( صحيح ) (٢٣٢/١)

وَعَنْ مَعَاذِ بْنِ جَبَلٍ قَالَ: احْتَبَسَ عَنَّا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ذَاتَ غَدَاةٍ عَنْ صَلَاةِ الصُّبْحِ حَتَّى كِدْنَا نَتَرَاءَى عَيْنَ الشَّمْسِ فَخَرَجَ سَرِيْعًا فَثُوِّبَ بِالصَّلَاةِ فَصَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَتَجَوَّزَ فِيْ صَلَاتِهِ فَلَمَّا سَلَّمَ دَعَا بِصَوْتِهِ. فَقَالَ لَنَا عَلَى مَصَافِكُمْ كَمَا أَنْتُمْ. ثُمَّ انْفَتَلَ إِلَيْنَا ثُمَّ قَالَ: أَمَّا إِنِّيْ سَأُحَدِّثُكُمْ مَا حَبَسَنِيْ عَنْكُمُ الْغَدَاةَ أَنِّيْ قُمْتُ مِنَ اللَّيْلِ فَتَوَضَّأْتُ وَصَلَّيْتُ مَا قُدِّرَ لِيْ فَنَعَسْتُ فِيْ صَلَاتِيْ حَتَّى اسْتَثْقَلْتُ فَإِذَا أَنَا بِرَبِّيْ تَبَارَكَ

---

85) వివరణ-746: అంటే ఖిబ్లా వైపు మలమూత్ర విసర్జన చేయరాదు. ఉమ్మివేయరాదు. ముక్కు చీదరాదు. ఒకవేళ నమా'జు స్థితిలో తప్పనిసరి అయితే ఖిబ్లా వైపుగాని, కుడి ప్రక్కకుగాని ఉమ్మరాదు. ఎడమవైపు ఎవరూ లేకపోతే ఎడమ వైపు ఉమ్మివేయవచ్చు. లేదా పాదం క్రింద ఉమ్మి, నమా'జు తర్వాత దాన్ని శుభ్రపరచివేయాలి. అయితే తన వస్త్రంలో ఉమ్మి తరువాత శుభ్రపరచుకోవటం అన్నిటికంటే ఉత్తమం.

وَتَعَالى فِيْ أَحْسَنِ صُوْرَةٍ. فَقَالَ يَا مُحَمَّدُ قُلْتُ لَبَّيْكَ رَبِّ. قَالَ: فِيْمَ يَخْتَصِمُ الْمَلأُ الأَعْلَى. قُلْتُ لَا أَدْرِيْ رَب. قَالَهَا: ثَلَاثًا. قَالَ: فَرَأَيْتُهُ وَضَعَ كَفَّهُ بَيْنَ كَتِفَيَّ حَتَّى وَجَدْتُ بَرْدَ أَنَامِلِهِ بَيْنَ ثَدْيَيَّ. فَتَجَلَّى لِيْ كُلُّ شَيْءٍ وَّعَرَفْتُ. فَقَالَ يَا مُحَمَّدُ. قُلْتُ لَبَّيْكَ رَبِّ. قَالَ: فِيْمَ يَخْتَصِمُ الْمَلأُ الأَعْلَى. قُلْتُ فِيْ الْكَفَّارَاتِ. قَالَ: مَا هُنَّ قُلْتُ مَشْيُ الأَقْدَامِ إِلَى الْجَمَاعَاتِ وَالْجُلُوْسُ فِيْ الْمَسَاجِدِ بَعْدَ الصَّلَوَاتِ وَإِسْبَاغُ الْوُضُوْءِ حِيْنَ الْكَرِيْهَاتِ. قَالَ ثُمَّ فِيْمَ؟ قُلْتُ: فِيْ الدَّرَجَاتِ. قَالَ: وَمَا هُنَّ؟ إِطْعَامُ الطَّعَامِ وَلِيْنُ الْكَلَامِ وَالصَّلَاةُ وَالنَّاسُ نِيَامٌ. ثُمَّ قَالَ: سَلْ. قُلِ اللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ فِعْلَ الْخَيْرَاتِ وَتَرْكَ الْمُنْكَرَاتِ وَحُبَّ الْمَسَاكِيْنِ وَأَنْ تَغْفِرَ لِيْ وَتَرْحَمَنِيْ وَإِذَا أَرَدْتَّ فِتْنَةً قَوْمٍ فَتَوَفَّنِيْ غَيْرَ مَفْتُوْنٍ أَسْأَلُكَ حُبَّكَ وَحُبَّ مَنْ يُّحِبُّكَ وَحُبَّ عَمَلٍ يُقَرِّبُنِيْ إِلَى حُبِّكَ". فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّهَا حَقٌّ فَادْرُسُوْهَا. ثُمَّ تَعَلَّمُوْهَا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ وَّسَأَلْتُ مُحَمَّدَ ابْنِ إِسْمَاعِيْلَ عَنْ هَذَا الْحَدِيْثِ فَقَالَ: هَذَا حَدِيْثٌ صَحِيْحٌ.

748. (60) [1/232-దృఢం]

మ'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ఒకరోజు 'ఫజ్ర్ నమా'జుకు ప్రవక్త (స) ఆలస్యంగా వచ్చారు. కాసేపట్లో సూర్యోదయం అవుతున్నట్టుగా ఉంది. ప్రవక్త (స) చాలా తొందరగా వచ్చారు. నమా'జు కోసం తక్బీర్ పలకబడింది. ప్రవక్త (స) నమా'జు చదివించారు. చాలా తొందరగా పూర్తి చేశారు. నమా'జు ముగించిన తర్వాత బిగ్గరగా, 'పంక్తుల్లో కూర్చొని ఉన్నవారు అలాగే కూర్చోండి,' అని అన్నారు. ఆ తరువాత మా వైపు తిరిగి, 'ఫజ్ర్ నమా'జులో నేనెందుకు ఆలస్యంగా వచ్చానో నేను మీకు చెప్తాను, దానికి కారణం ఏమిటంటే, ఈ రోజురాత్రి నేను తహజ్జుద్ నమా'జుకు లేచి వు'దూ చేశాను. చదవగలిగినంత నమా'జు చదివాను. నమా'జులోనే నాకు కునుకు వచ్చేసింది. చివరికి గాఢ నిద్ర ముంచుకొచ్చింది. ఈ గాఢ నిద్రలో నేను కలలో అల్లాహ్(త)ను మంచి రూపంలో చూశాను. కలలో అల్లాహ్ (త) నన్ను ఇలా ఆదేశించాడు, 'ఓ ముహమ్మద్!' అని అన్నాడు, దానికి నేను, 'ఓ ప్రభూ! నేనిక్కడే ఉన్నాను,' అని అన్నాను. దానికి అల్లాహ్, 'సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారు,' అని అడిగాడు. దానికి నేను, 'నాకు తెలియదు,' అని అన్నాను. అల్లాహ్ మూడుసార్లు ప్రశ్నించాడు. నేను మూడుసార్లు, 'తెలియదని,' సమాధానం ఇచ్చాను. ఆ తరువాత అల్లాహ్ తన చేతిని నా మెడ వెనుక భాగంపై పెట్టాడు. దాని చల్లదనం నా గుండెలో కలిగింది. ప్రతి వస్తువు నాకు కనబడసాగింది. ప్రతి వస్తువును నేను గుర్తించాను. అప్పుడు అల్లాహ్ ఇలా ఆదేశించాడు. 'ఓ ము'హమ్మద్! అని అన్నాడు. దానికి నేను, 'నేనిక్కడే ఉన్నానని,' అన్నాను. అప్పుడు అల్లాహ్, "సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారు," అని అడిగాడు. దానికి నేను, పరిహారాల గురించి,' అని అన్నాను. అల్లాహ్, 'ఈ పరిహారాలు అంటే ఏమిటి,' అని అడిగాడు. దానికి నేను, 'సామూహిక నమా'జు కోసం నడచి వెళ్ళడం, ఒక నమా'జు తర్వాత మరో నమా'జు కోసం వేచి ఉండటం, కష్టంగా ఉన్నాసరే పరిపూర్ణ వు'దూ చేయటం,' అని అన్నాను. ఆ తరువాత మళ్ళీ, అల్లాహ్, 'సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారో చెప్పు,' అని అన్నాడు. దానికి నేను, 'ఉన్నత స్థానాలు గురించి,' అని అన్నాను. అల్లాహ్ నన్ను, 'ఆ స్థానాలు ఏమిటని,' అడిగాడు. దానికి నేను, 'అన్నం పెట్టటం, వినయంగా, నిదానంగా మాట్లాడటం, అందరూ నిద్ర పోతున్నప్పుడు నమా'జు చదవటం,' అని అన్నాను. అప్పుడు అల్లాహ్ "నీవేం కోరుకుంటావో కోరుకో" అని అన్నాడు. అప్పుడు నేను, "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఫి'అలల్ 'ఖైరాతి వ తర్కల్ మున్కరాతి, వ 'హుబ్బల్ మసాకీన్, వ అన్ త'గ్ఫర్లీ వ తర్'హమ్నీ, వ ఇజా' అరద్ త ఫిత్నతన్ ఫీ ఖౌమిన్ ఫతవఫ్ఫనీ గైరమఫ్తూన్. వ అస్అలుక 'హుబ్బక, వ 'హుబ్బ మన్యుయు'హిబ్బుక వ'హుబ్బ అమలిన్ యుఖర్రిబునీ ఇలా హుబ్బిక." - 'ఓ అల్లాహ్! నేను నిన్ను మంచి పనులు చేసే, చెడుపనులకు దూరంగా ఉండే, పేదలను ప్రేమించే, నీవు నన్ను క్షమించే, నన్ను కనికరించే భాగ్యాన్ని కోరుతున్నాను. ఒకవేళ నీవు నా జాతిని ఉపద్రవానికి గురిచేయదలచుకుంటే, అంతకు ముందే నన్ను అంతంచేయి. ఇంకా నేను నీ ప్రేమను, నీవు ప్రేమించేవారి ప్రేమను, ఇంకా నీప్రేమను చేకూర్చే మంచి పనుల ప్రేమను కోరుతున్నాను." ఆ తర్వాత ప్రవక్త (స) మమ్మల్ని ఉద్దేశించి, 'ఇది సత్యస్వప్నం, దీన్ని మీరు జ్ఞాపకం చేసుకొని ఇతరులకు నేర్పండి,'

అని అన్నారు. (అ'హ్మద్, తిర్మిజి'/ప్రామాణికం, దృఢం, బు'ఖారీ (ము'హమ్మద్ బిన్ ఇస్మా'ఈల్) కూడా దీన్ని 'స'హీ'హ్ 'హదీసు'గా పేర్కొన్నారు.

٧٤٩ - [ ٦١ ] ( صحيح ) (٢٣٤/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ إِذَا دَخَلَ الْمَسْجِدُ قَالَ: "أَعُوْذُ بِاللهِ الْعَظِيْمِ وَبِوَجْهِهِ الْكَرِيْمِ وَسُلْطَانِهِ الْقَدِيْمِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ". قَالَ: "فَإِذَا قَالَ ذٰلِكَ. قَالَ: الشَّيْطَانُ حُفِظَ مِنِّيْ سَائِرَ الْيَوْمِ." رَوَاهُ أَبُوْدَاوُدَ.

749. (61) [1/234-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్రూ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో ప్రవేశించినప్పుడు, ''అ'ఊజు బిల్లాహిల్ 'అజీమ్ వబివజ్‌హిహిల్ కరీమ్ వ సుల్ 'తాని హిల్ ఖదీమ్ మినష్షై'తానిర్రజీమ్,'' 'సర్వోత్తముడైన అల్లాహ్ తో, ఆయన అనుగ్రహ ముఖాకృతితో, ఆయన యొక్క ఎడతెగని సామ్రాజ్యాధికారం ద్వారా, ధిక్కరించబడిన షై'తాన్ నుండి శరణు కోరుతున్నాను.' ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్ లో ప్రవేశించి నపుడు ఎవరైనా ఈ దు'ఆ పఠిస్తే, 'ఈ వ్యక్తి నా నుండి పగలంతా రక్షించుకోబడ్డాడు,' అని షై'తాన్ విచారిస్తాడు." (అబూ దావూ'ద్)

٧٥٠ - [ ٦٢ ] ( صحيح ) (٢٣٤/١)

وَعَنْ عَطَاءِ بْنِ يَسَارٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَللّٰهُمَّ لَا تَجْعَلْ قَبْرِيْ وَثْنًا يَعْبُدُ اشْتَدَّ غَضَبَ اللهِ عَلَى قَوْمٍ اتَّخَذُوْا قُبُوْرَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ". رَوَاهُ مَالِكٌ مُرْسَلًا.

750. (62) [1/234-దృఢం]

'అ'తా బిన్ యసార్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''అల్లాహుమ్మ లా తజ్'అల్‌నీ ఖబ్‌రీ వస'నన్ యు'అబదు'' - 'ఓ అల్లాహ్! నా సమాధిని ఆరాధించబడే విగ్రహంగా చేయకు. ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్న వారిపై దైవాగ్రహం విరుచుకుపడుతుంది.' (మాలిక్)

٧٥١ - [ ٦٣ ] ( لم تتم دراسته ) (٢٣٤/١)

وَعَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَسْتَحِبُّ الصَّلَاةِ فِيْ الْحِيْطَانِ. قَالَ بَعْضُ رُوَاتِهِ يَعْنِيْ الْبَسَاتِيْنَ رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ الْحَسَنِ بْنِ أَبِيْ جَعْفَرٍ وَقَدْ ضَعَّفَهُ يَحْيَى ابْنُ سَعِيْدٍ وَغَيْرُهُ.

751. (63) [1/234-అపరిశోధితం]

ము'ఆజ్ బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) తోటల్లో నమా'జ్ చదవటాన్ని అభిలషించేవారు. (తిర్మిజి'/ ఏకోల్లేఖనం. 'హసన్ బిన్ అబీ జ'అఫర్‌ను య'హ్యా బిన్ స'యీద్ మొదలైన వారు బలహీన రావీగా పేర్కొన్నారు).

٧٥٢ - [ ٦٤ ] ( ضعيف ) (٢٣٤/١)

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الرَّجُلِ فِيْ بَيْتِهِ بِصَلَاةٍ وَصَلَاتُهُ فِيْ مَسْجِدِ الْقَبَائِلِ بِخَمْسٍ وَّعِشْرِيْنَ صَلَاةً وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الذي يُجَمَّعُ فِيْهِ بِخَسِمِائَةِ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الْأَقْصَى بِخَمْسِيْنَ أَلْفَ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ مَسْجِدِيْ بِخَمْسِيْنَ أَلْفَ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الْحَرَامِ بِمِائَةِ أَلْفِ صَلَاةٍ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

752. (64) [1/234-బలహీనం]

అనస్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఇంటిలో నమా'జ్ చదివితే, ఒక్క నమా'జ్ పుణ్యమే లభిస్తుంది. వీధిలో ఉన్న మస్జిద్‌కు వెళ్ళి చదివితే 25 నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. జామి'అ మస్జిద్‌లో నమా'జ్ చదివితే 500 నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. మస్జిద్ అల్‌అ'ఖ్సా లో నమాజ్ చదివితే 50 వేల నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. నా మస్జిద్‌లో నమాజ్ చదివితే 50 వేలనమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. ఇంకా మస్జిద్ అల్ 'హరామ్‌లో నమా'జ్ చదివితే లక్ష నమా'జుల పుణ్యం లభిస్తుంది." (ఇబ్నె మాజహ్)

٧٥٣ - [ ٦٥ ] ( متفق عليه ) (٢٣٥/١)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ أَيُّ مَسْجِدٍ وُضِعَ فِيْ الْأَرْضِ أَوَّلَ؟ قَالَ: "اَلْمَسْجِدُ الْحَرَامُ". قَالَ: قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قَالَ: "ثُمَّ الْمَسْجِدُ الْأَقْصَى". قُلْتُ: كَمْ بَيْنَهُمَا؟ قَالَ: "أَرْبَعُوْنَ عَامًا ثُمَّ الْأَرْضُ لَكَ مَسْجِدٌ فَحَيْثُمَا أَدْرَكَتْكَ الصَّلَاةُ فَصَلِّ".

753. (65) [1/235-ఏకీభవితం]

అబూ జ'ర్ (ర) కథనం: నేను ప్రవక్త (స) ను, 'ఓ ప్రవక్తా! అన్నిటికంటే ముందు భూమిపై ఏ మస్జిద్ నిర్మించబడింది,' అని ప్రశ్నించాను. దానికి ప్రవక్త (స), మస్జిదె హరామ్,' అని అన్నారు. 'ఆ తరువాత ఏ మస్జిద్!' అని నేనడిగాను. ప్రవక్త (స), 'మస్జిదె అఖ్సా,' అని అన్నారు. మళ్ళీ నేను, 'ఈ రెంటి నిర్మాణంలో ఎంత తేడా ఉంది,' అని అడిగాను. ప్రవక్త

(స), '40 సంవత్సరాలు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇప్పుడు భూమంతా మీ కోసం సజ్దా చేసే ప్రాంతమే, ఎక్కడ కోరితే అక్కడ నమా'జ్ చదువుకో వచ్చు,' అని అన్నారు.[86] (బు'ఖారీ, ముస్లిమ్)

=====

## ٨ - بَابُ السَّتْرِ

## 8. ఆచ్ఛాదన

అంటే మర్మాంగాన్ని కప్పి ఉంచటం అత్యంత అవసరం. మానవులకు జంతువులకు ఉన్న తేడాల్లో ఇది ఒకటి. జంతువులు వస్త్రాలు ధరించి మర్మాంగాన్ని కప్పి ఉంచవు. కాని మానవుడు తన మర్మాంగాల్ని తప్పనిసరిగా కప్పి ఉంచుతాడు. అల్లాహ్ (త) వస్త్రాలను మానవులు ధరించ టానికి సృష్టించాడు.

ఖుర్ఆన్‌లో ఇలా ఉంది, " ఓ ఆదమ్ సంతానమా! వాస్త వానికి మేము మీకొరకు వస్త్రాలను కల్పించాము, అవి మీ మర్మాంగాలను కప్పుతాయి మరియు మీకు అలంకార మిస్తాయి." (అల్-అ'అరాఫ్, **7:26**)

ఆరాధనా సమయంలో వస్త్రాలు తప్పకుండా ధరించాలి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఆదేశం, ఓ ఆదమ్ సంతానమా ప్రతి మస్జిద్‌లో (నమా'జ్‌లో) మీ వస్త్రా లంకరణ పట్ల శ్రద్ధ వహించండి."(అల్-అ'అరాఫ్, **7:31**)

అకారణంగా నగ్నంగా నమా'జు చదివితే నమా'జు స్వీకరించబడదు.

ప్రవక్త (స) ప్రవచనం, "యుక్త వయస్సుకు చేరిన స్త్రీ యొక్క నమా'జు తలపై వస్త్రం లేకుండా స్వీకరించబడదు."

ప్రవక్త (స) ప్రవచనం, "ఎవ్వరూ నగ్నంగా బైతుల్లాహ్ తవాఫ్ చేయరాదు." అదేవిధంగా నమా'జ్ సమయంలో కూడా ఎవ్వరూ నగ్నంగా ఉండరాదు. ప్రవక్త (స) ప్రవచనం, "మీ రెప్పుడూ నగ్నంగా ఉండకండి. ఎందుకంటే మీకు వేరు కాని వారు మీవెంట ఉన్నారు. అయితే మలమూత్ర విసర్జన మరియు సంభోగ సమయాల్లో తప్ప." (తిర్మిజి')

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٧٥٤ - [ ١ ] ( متفق عليه ) (٢٣٦/١)

عَنْ عُمَرَ بْنِ أَبِيْ سَلَمَةَ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ فِيْ ثَوْبٍ وَّاحِدٍ مُّشْتَمِلًا بِهِ فِيْ بَيْتِ أُمِّ سَلَمَةَ وَاضِعًا طَرَفَيْهِ عَلَى عَاتِقَيْهِ.

754. (1) [1/236-ఏకీభవితం]

'ఉమర్ బిన్ అబీ సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఉమ్మె సలమహ్ ఇంటిలో ఒకే వస్త్రంలో నమా'జు చదువుతుండగా నేను చూశాను. ప్రవక్త (స) ఆ వస్త్రాన్ని ఎలా ధరించి ఉన్నా రంటే, దాని రెండు మూలలు ప్రవక్త (స) రెండు భుజాలపై ఉన్నాయి.[87] (బు'ఖారీ, ముస్లిమ్)

---

86) వివరణ-753: ఈ 'హదీసు' ద్వారా ఈ రెండు మస్జిదుల మధ్య 40 సంవత్సరాల తేడా ఉంది. ఇతర 'హదీసు'ల ద్వారా బైతుల్లాహ్‌ను నిర్మించినవారు ఇబ్రాహీమ్ మస్జిదె అఖ్సా నిర్మించినవారు సులైమాన్ (అ) అని ఉంది. 'ఈ రెంటి మధ్య వేల సంవత్సరాలు తేడా ఉంది. మరి 40 సంవత్సరాలు ఎలా అవుతుంది?' దీనికి సమాధానం ఏమిటంటే, 'అందరి కంటే ముందు దీన్ని ఆదమ్ (అ) నిర్మించారు. ఆయన తరువాత ఆయన సంతానం బైతుల్లాహ్ నిర్మించిన 40 సంవత్సరాల తర్వాత మస్జిదె అఖ్సా నిర్మించారు. ఈవిధంగా 40 సంవ త్సరాలు తేడా సరైనదే.'

87) వివరణ-754: *ముష్తమిల్, ఇష్తిమాల్,* షమల్ అంటే కప్పటం, చుట్టుకోవటం అని అర్థం. అంటే వస్త్రాన్ని శరీరానికి చుట్టుకోవటం. ఇది రెండు విధాలుగా ఉంటుంది. 1. శరీరాన్నంతా చేతులు కదపలేని విధంగా, చేతులు కదిపితే వస్త్రం తొలగిపోయే విధంగా చుట్టు కోవడం, ఈ విధంగా వస్త్రం ధరించటాన్ని ప్రవక్త(స) వారించారు.అయితే కప్పుకొని ,వస్త్రం తొలగిపోయే భయం లేకపోతే మరేం ఫరవాలేదు.ఈ 'హదీసు'లో ప్రవక్త(స) ఇష్తిమాల్ చేసి నమా'జు చదివారని ఉంది. దీని ద్వారా ఇష్తిమాల్ ధర్మసమ్మతమని తెలుస్తుంది. మరో 'హదీసు'లో ప్రవక్త(స) ఇష్తిమాల్ సమా నుండి వారించారు. ఇంకా ఒకవేళ తన ఇంటిలో ఒకే వస్త్రం కప్పుకొని నమా'జు చదివితే మరేం ఫరవాలేదు అని ప్రవచించారు. అయితే ఇష్తిమాల్ సమా చేయరాదు, వస్త్రం ఒకవేళ పొడవుగా ఉంటే, ఒక్క వస్త్రాన్నే ధరించి నమా'జుచేయటంలో తప్పులేదు. దాని రెండు మూలలు రెండు భుజాలపై ఉండే టట్లు చూసుకోవాలి. అయితే చేతులను బయటకువదలి ధరించాలి.ఒకవేళ చిన్నదిగా ఉంటే నడుముకు కట్టుకోవాలి. ఇంకా యూదులను అనుసరించరాదు. ఎందుకంటే యూదులు చేతులు లోపలపెట్టి నమా'జు చదువుతారు.